# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption


హైదరాబాద్
15-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 10

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# జగన్‌కు వెన్నుపోట్లు

## వైసీపీ ఓటమికి సొంత పార్టీ నేతల ప్లాన్లు

## నమ్మి వెనుక పెట్టుకుంటే జగన్‌కు గోతులు





త్రిపురాంతకం ఎంపీపీపై అవిశ్వాసం వెనుక కుట్రలు

ఆదిమూలపు సురేష్ ఓ వర్గానికి కొమ్ముకాశారా?

జగన్‌తో ఆదిమూలపు సురేష్‌కు వైరమా?

పదవి అనుభవించినాక కుట్రలు చేస్తున్నారా?

నమ్ముకుంటే జగన్‌పై విషం కక్కారా?

ఆదిమూలపు సురేష్‌పై చర్యలుంటాయా?

జగన్ ఏ నిర్ణయం తీసుకోబోతున్నారు?

క్రైమ్ మిర్రర్, అమరావతి బ్యూరో

ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌కు సొంత పార్టీ నేతల నుంచే వెన్నుపోట్లు మొదలయ్యాయా? నమ్మి పక్కన పెట్టుకుంటే వెనుక చేరి గోతులు తీస్తున్నారా? వైసీపీ ఓటమికి సొంత పార్టీలోని కీలక నేతలే ప్రయత్నిస్తున్నారా? ప్రకాశం జిల్లా త్రిపురాంతకం ఎంపీపీపై అవిశ్వాసం వెనుక మాజీ మంత్రి హస్తం ఉందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇంతకీ త్రిపురాంతకం ఎంపీపీపై అవిశ్వాసం వెనుకున్న కుట్ర ఏంటి? వెన్నుపోటు పొడిచిన ఆ మాజీ మంత్రి ఎవరు.?

- మిగతా 2వ పేజీలో



## ఎస్సీ వర్గీకరణకు
# చట్టబద్ధత

వర్గీకరణ అమలు చేస్తూ ఉత్తర్వులు

ఎన్నో ఏళ్ల పోరాటానికి చట్టబద్ధత వచ్చింది

మంత్రులతో కలసి ఉత్తర్వులు ఇచ్చిన సిఎం రేవంత్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా

- మిగతా 2వ పేజీలో

# అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు


ఎస్సీల ఆదాయం పెంచేదిశగా ప్రత్యేక చర్యలు

దళితుడిని స్పీకర్ చేసిన ఘనత మాదే

అమరావతికి ప్రతిష్టాత్మక వర్సిటీల రాక

రెసిడెన్షియల్ స్కూళ్లల్లో మెరుగైన భోజనం

పొన్నెకల్లులో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు



**గుంటూరు,(క్రైమ్ మిర్రర్):** అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో

- మిగతా 2వ పేజీలో

# పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

ఆయన ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష

అంబేడ్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం

దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్





# అమరావతి భూ కేటాయింపులపై శ్వేతపత్రం

ఎవరెవరికి ఏ పద్దతిన కేటాయించారో చెప్పంది

కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్

అమరావతి,(క్రైమ్ మిర్రర్): రాజధాని అమరావతి మొదటి దశలో సమీకరించిన 34 వేల ఎకరాల్లో ఏ సంస్థలకు ఎంత భూమి కేటాయించారు,

2లో

## కృష్ణానది లంకభూముల్లో స్పోర్ట్స్ సిటీ

2వేల ఎకరాల భూమి అవసరమవుతుందని అంచనా

ఎమ్మెల్యేలతో కలసి లంకభూముల్లో పర్యటన

అమరావతి పనుల్లో వేగం పుంజుకుందన్న నారాయణ

విజయవాడ, (క్రైమ్ మిర్రర్): కృష్ణా నదీ తీరాన స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు దిశగా ఆలోచన చేస్తోంది. ఇబ్రహీంపట్నంను అనుకుని

## చరిత్రలో నిలిచిపోయేలా
# రజతోత్సవ సభ

సూర్యాపేట సన్నాహక సభలో ఎమ్మెల్యే జగదీవ్ రెడ్డి

**సూర్యాపేట, (క్రైమ్ మిర్రర్):** చరిత్రలో నిలిచిపోయేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పిలుపునిచ్చారు. రజతోత్సవ సన్నాహక సభను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని



2లో

# పర్యావరణ విధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

మేం రక్షణకు పాటు పడుతుంటే...వారు ధ్వంసం చేస్తున్నారు

హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు

అంబేద్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది

వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్

హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ

**చండీఘడ్, (క్రైమ్ మిర్రర్):** అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో

2లో



# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

(మొదటి పేజీ తరువాయి)

వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్-ఆ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్-ఇ లో మధ్యస్థ లబ్దిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్- ఈలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్ధత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాహిత పథకాలపై ఆయన వివరించారు. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేలు ఆర్థిక భరోసాగా అందిస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించామని, భూమిపై హక్కుల కోసం భూభారతి పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ఈ నిర్ణయాలు తెలంగాణలోని ఎస్సీ వర్గాలకు సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రగతిపథంలో ముందడుగు వేయడం అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీ-ఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చా రన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు.అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టు-గా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్యం÷-ర కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు- కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్య్రానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు. అంబేద్కర్ నమ్మిన సిద్దాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, వారికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-ఆవశ్యకతను బోధిస్తూ, వివరిస్తూ, తెలంగాణకు అన్యాయం జరిగితే పోరాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యంగం ఆధారంగా రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. అలా సాధించుకున్న రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యక్రమాలు అమలుచేశారు. బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వంలో వేలాది మంది పిల్లలను అమెరికా పంపించాం, లక్షలాది పిల్లలను పటిష్టమైన పునాదివేశాం. 1022 పాఠశాలలు పెట్టి, ఒక్కో విద్యార్థిపై నెలకు రూ.10 వేలు, సంవత్సరానికి లక్షా 25 వేలు ఖర్చుపెట్టి ప్రపంచంతో పోటీ- పడేలా తయారుచేసి అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్. గురుకులాలు మాత్రమే కాదు, పదేండ్ల కాలంలో 7 వేల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ఇచ్చి విదేశి విద్య అభ్యసించడానికి తెలంగాణ నుంచి పంపించాం. రాజకీయాల్లో అప్పుడుఅప్పుడు ఓడుతాం.. గెలుస్తాం. అవన్నీ ఒక విషయం కాదు. కానీ కేసీఆర్ లాంటి సాహసి, స్వాప్నికుడు, దమ్మున్న నాయుడు మాత్రమే దళితబంధులాంటి కార్యక్రమాన్ని ఆలోచన చేయగలుగుతాడు. రాజకీయాలు ఆలోచించి లాభనష్టాలు బేరీజు వేసుకుని ఇస్తే సీట్లు- వస్తయా, ఇయ్యకపోతే సీట్లు- వస్తయా అని ఆలోచించేటోనికి అర్థంకూడా కాదు. ఎందుకంటే ఒక రైతుబంధు పెట్టాలన్నా ఖలేజా ఉండాలి. దళితబందు పెట్టాలన్నా, పేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పాలన్నా దమ్ముండాలి. ఆ దమ్మున్న నాయకుడే కేసీఆరే. వెయ్యి మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే మొదలైతది. ఆ వెయ్యి మైళ్ల ప్రయాణానికి భారతదేశ స్వాతంత్య్రానంతరం మొదటిసారి ఒక స్వాప్నికుడిలా ఆలోచించి దళితులు ధనికులు ఎందుకు కావొద్దని ఆలోచించిన నాయకుడు కేసీఆర్. దళితబంధు పథకంతో లక్షలాది మంది జీవితాలను మార్చలేకపోవచ్చు.

## చరిత్రలో నిలిచిపోయేలా రజతోత్సవ సభ

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు జగదీశ్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్ పిలుపు మేరకు ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న సభకు తరలివెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవుతున్నాయని అన్నారు. కేసీఆర్ స్పీచ్ కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ సమయంలోనే వైఫల్యం చెందిందని జగదీశ్ రెడ్డి అన్నారు. నెరవేర్చలేని హామీలతో కాంగ్రెస్ అభాసుపాలైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీపై అన్ని రంగాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని తెలిపారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదు.. రైతు బీమా లేదు.. రుణమాఫీ పూర్తి కాలేదని.. ఆసరా ఫించన్లు పెంచలేదని.. ఉన్న పింఛన్లు సమయానికి ఇస్తలేరని విమర్శించారు. ఎన్నికల ముందు అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఇప్పుడు చేతులు ఎత్తేసే దుస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలకు మోసపోయి ప్రజలు గోసపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాల ప్రజల నోట నేడు కేసీఆర్ మాటలే వినిపిస్తున్నాయని జగదీశ్ రెడ్డి తెలిపారు. నీళ్లు లేక ఎండిన పంటలు.. చేతికొచ్చిన ఎంతో కొంత పంటకు మద్దతు ధర లేక అన్నదాతలు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, రైతాంగం ఇలా అన్ని రంగాలలో ఎవరి నోట విన్న నేడు కేసీఆర్ మాటే వినిపిస్తుందని అన్నారు. గత పదేండ్లు బీఆర్ఎస్ హయాంలో.. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రశాంత వాతావరణాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటు-న్నారని తెలిపారు. ఉద్యమ సమయంలోనే అందరి కష్టాలు తెలుసుకొని రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల అభివృద్ధితో మన రాష్టాన్ని యావత్ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుకున్నామని తెలిపారు.

# జగన్‌కు వెన్నుపోట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఆదిమూలపు సురేష్ గత వైసీపీ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి. జగన్ కేబినెట్‌లో ఐదేళ్లు పూర్తిగా మంత్రి పదవి అనుభవించిన నాయకుడు. ఆదిమూలపు సురేష్‌ను బాగా నమ్మారు వైఎస్ జగన్. వైసీపీ హయాంలో మూడేళ్ల తర్వాత కేబినెట్ విస్తరణ జరిగింది. ఆ సమయంలో చాలా మందిని మంత్రి పదవుల నుంచి తప్పించి కొత్త వారికి ఛాన్స్ ఇచ్చారు జగన్. సమీప బంధువు అయిన బాలినేని శ్రీనివాస్‌రెడ్డిని కూడా పక్కనపెట్టారు. కానీ ఆదిమూలపు సురేష్‌ను మాత్రం కేబినెట్‌లో కొనసాగించారు. అంత నమ్మకం పెట్టుకుంటే ఆయన ఏం చేశారు..? గత ఎన్నికల్లో తన నియోజకవర్గం మార్చారని అసంతృప్తి వెళ్లగక్కారు. పార్టీకే వెన్నుపోటు పొడిచే ప్రయత్నం చేశారని సమాచారం. 2024 ఎన్నికల్లో నేతల నియోజకవర్గాలను జగన్ మార్చారు. ఈ క్రమంలో ఆదిమూలపు సురేష్‌ను కూడా సొంత నియోజకవర్గం ఎర్రగొండపాలెం నుంచి కొండెపికి పంపారు. కొండెపి నుంచి సురేష్ ఓడిపోయారు. ఎర్రగొండపాలెం నుంచి పోటీ చేసిన వైసీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ గెలిచారు. తన



నియోజకవర్గం మార్చడం వల్లే ఓడిపోవాల్సి వచ్చిందని సురేష్ భావిస్తున్నారట. ఆ అసంతృప్తితోనే త్రిపురాంతకం ఎంపీపీపై అవిశ్వాసం విషయంలో టీడీపీకి సహకరించారని ఆయనపై ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని త్రిపురాంతకం ఎంపీపీపై టీడీపీ నేతలు అవిశ్వాసం పెట్టారు. ఆ సమయంలో అక్కడ ఎక్కువ మంది ఎంపీటీసీలు వైసీపీ నుంచి టీడీపీలోకి జంపయ్యారు. దీంతో ఇరుపార్టీల బలాబలాలు సమానం అయ్యాయి. అయితే టీడీపీకి వెళ్లిన ఎంపీటీసీల్లో ఒకరు వైసీపీ అనుకూలంగా ఓటువేయడంతో ఎంపీపీ పదవిని వైసీపీ నిలబెట్టుకుంది. అయితే వైసీపీ నుంచి టీడీపీలో జంప్ అయిన ఎంపీటీసీలు మాజీ మంత్రి సురేష్ వర్గానికి చెందినవారని, ఆయన అనుమతితోనే తెలుగుదేశంలో పార్టీలో చేరారని సమాచారం. దీంతో.. ఆయనపై హైకమాండ్‌కు ఫిర్యాదు చేశారు. ఎర్రగొండపాలెం వైసీపీ నేతలు. అధిష్టానం కూడా ఆదిమూలపు సురేష్ తీరుపై సీరియస్‌గా ఉన్నట్టు తెలుస్తోంది. మొత్తంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో రాజకీయం ఆదిమూలపు సురేష్ వర్సెస్ తాటిపర్తి చంద్రశేఖర్ అన్నట్టు సాగుతోంది. దీనిపై వైసీపీ అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం అని వివరించారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేడ్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేడ్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా అని గుర్తు చేశారు. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు. పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు. అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేడ్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన

వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచంలో చాలా మంది తెలుగువారు ఉన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మార్గదర్శి, బంగారు కుటు-ంబంలో అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చాం. ప్రైవేటు-భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నాం. పొన్నెకల్లులో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవు, 6 నెలల్లో నిర్మిస్తాం. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. ఎప్పుడూ చూడని భయంకర రాజకీయాన్ని 2019-24 మధ్య చూశానని సీఎం చంద్రబాబు అన్నారు. చివరకు తాను కూడా బయటకు రాలేని పరిస్థితి కల్పించారని ధ్వజమెత్తారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కిందనున్న చెట్లను నరికివేశారని గుర్తు చేశారు. ప్రజల అభిమానంతో తెదేపా తరఫున 94శాతం అభ్యర్థులు గెలిచారని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం తమదని చంద్రబాబు తెలిపారు. మీలో రాజధాని ఉత్సాహం కనిపిస్తుంది.. భవిష్యత్తులో మేము ఎక్కడికీ వెళ్లాల్సిన పని లేదన్న సంతోషం మీలో కనిపిస్తుంది అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది.. మనం ఇలా సంతోషంగా ఉన్నామంటే అంబేడ్కర్ రాజ్యాంగమే కారణం.. నేను మీకు ఆయుధాలు ఇవ్వలేదు.

# పర్యావరణ విధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేడ్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేడ్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేడ్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు.

# అమరావతి భూ కేటాయింపులపై శ్వేతపత్రం

ఏ ప్రాతిపదికన భూములు ఇచ్చారు అనే వివరాలతో కూడిన శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. రాజధాని రెండో దశలో భూ సమీకరణలో భాగంగా 44 వేల ఎకరాల్లో తీసుకోనుండటంపై సోమవారం విడుదల చేసిన ప్రకటనలో అసంతృప్తి వ్యక్తం చేశారు. మొదటి దశలో 34 వేల ఎకరాల్లో సీడ్ కేపిటల్‌కు కేటాయించిన భూములు మినహాయిస్తే 20 వేల ఎకరాలు, ప్రభుత్వ భూములు మరో 15 వేల ఎకరాలు ఎవరికిచ్చారని ప్రశ్నించారు. అద్భుత ప్రపంచం కడతానని అరచేతిలో వైకుంఠం చూపించడం, ఏఐ గ్రాఫిక్స్‌తో మాయ చేయడం, లేనిది ఉన్నట్లు-గా నమ్మించడం ఒక్క చంద్రబాబుకే తెలిసిన విద్య అని విమర్శించారు. రాజధాని విస్తరణ పేరుతో విలువైన రైతుల భూములను మళ్ళీ తక్కువకే కాజేసి తన అనునయులకు కట్టబెట్టి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూసే కుట్ర తప్ప మరోటి కాదన్నారు. సింగపూర్‌ను తలదన్నే ఆకాశ హర్మ్యాలు ఎక్కడీ అని ప్రశ్నించారు. తాజాగా మరో 44 వేల ఎకరాలు గుంజుకోవడం మరో 4 మండలాల రైతులను మోసం చేయడమేనని అన్నారు.

## కృష్ణానది లంకభూముల్లో స్పోర్ట్స్ సిటీ

ఉన్న కృష్ణా లంక భూములను మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమా, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, ఇతర అధికారులు పరిశీలించారు. కృష్ణా నదిలో ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల పరిధిలోనీ పెదలంక, చిన లంకలో ఉన్న లంకభూములు పరిశీలించారు. మూడు కిలోమీటర్లు లంక భూముల్లో కాలినడకన తిరిగారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు ఊపందుకుంటున్నాయని.. ఇప్పటికే 3 వేల మంది కార్మికులు,500 మెషీన్లు పనులు చేస్తున్నాయన్నారు. ఈ నెలాఖరుకు సుమారు 15 వేల మంది కార్మికులు రోజువారీ పనుల్లో పాల్గొంటారని మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ- ఉండాలని సీఎం చంద్రబాబు చెప్పినట్లు వెల్లడించారు. దీని కోసం 2 వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందని.. కృష్ణా లంక భూముల్లో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు- స్పష్టం చేశారు. జలవనరుల శాఖ అధికారులు, కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి కమిటీ ఏర్పాటు చేశామన్నారు. నెలరోజుల్లోగా కమిటీ నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని.. కమిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలతోపాటు స్థానిక నేతలు కోరుతున్నారని అన్నారు. అంతర్జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ ఉండాలని సీఎం చంద్రబాబు సైతం చెప్పారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అందుకోసం 2 వేల ఎకరాల భూమి అవసరమవుతోందని పేర్కొన్నారు. కృష్ణా లంక భూముల్లో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలపై కమిటీ-ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందుకోసం.. జల వనరుల శాఖ అధికారులు, కలెక్టర్‌తోపాటు- ఇతర ఉన్నతాధికారులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. ఈ కమిటీ- నెలరోజుల్లోగా నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆ కమిటీ- ఇచ్చే నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. అయితే ఎన్టీఆర్ జిల్లాలోని కృష్ణా నదీ తీరాన స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు- చేయాలనీ ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమా ప్రభుత్వాన్ని కోరుతున్నారన్నారు.

# నాంపల్లి లో అంగరంగ వైభవం గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు

## నాంపల్లి మండలంలో వాడవాడలా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు





**క్రైమ్ మిర్రర్,నాంపల్లి :** నాంపల్లి మండల కేంద్రంలో నాంపల్లి జాతీయ అంబేద్కర్ యువ కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జన్మదిన వేడుకలను ఘనంగా జరిగాయి నిర్వహించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవ కార్యక్రమానికి జాతీయ అంబేద్కర్ యువ కేంద్రం అధ్యక్షులు గాలెంక గురుపాదం అధ్యక్షత వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో గల రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూల మాలలు అలంకరించి, ఆయన విగ్రహానికి పార్టీలకతీతంగా వివిధ పార్టీల నాయకులు, అధికారులు, యువజన సంఘాల నాయకులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పెద్ద ఎత్తున పూలమాలలు వేసి జై భీమ్ జై భీమ్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవ సభలో నాంపల్లి మాజీ ఎంపీపీ మేకల కిషోర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, మండల మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య ముదిరాజ్, జిల్లా బాలల హక్కుల సమితి సభ్యులు ఈద భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మండల పరిషత్ అధికారి ఎస్ ఝాన్సీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పానుగంటి వెంకటయ్య గౌడ్, త్రివేణి సంగమం సోషల్ వర్క్ చైర్మన్ ఈదశేఖర్, అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం, మాల మహానాడు మండల అధ్యక్షుడు గొల్ల బోయిన వెంకటయ్య, టీయూడబ్ల్యూజే - 143 నాంపల్లి మండల శాఖ అధ్యక్షులు గడ్డం వెంకటేష్, టి యు డబ్ల్యూ జే నియోజకవర్గం ఉపాధ్యక్షులు కాంసెట్టి ప్రెస్ యాదయ్య, బుష్పాక సంజీవ, విద్యావేత్త గాదేపాక వేలాద్రి, యువ న్యాయవాదులు కోరే కిషన్, కోరే శ్రీనివాస్, గాదేపాక ప్రవీణ్, సంజీవ, సింగిల్ విండో డైరెక్టర్ ఢిల్లీ సత్తయ్య యాదవ్, కర్నే యాదయ్య, ఎదుల్ల సునీత, కోరే లలిత, బిరుదోజు యాదమ్మ, గాదెపాక నాగరాజు, మాల్ మార్కెట్ డైరెక్టర్ యాదగిరి,కోరే శివ, కోరే శేఖర్ బాబు, కోరే జయరాములు, కత్తుల రాజు, మాజీ ఎంపీటీసీ జడ బిక్షం, డోలు దెబ్బ అధ్యక్షులు పన్నాల మల్లయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్, నాంపల్లి పట్టణ మాజీ ఉపసర్పంచ్ సంగెం గణేష్ పాల్గొని వారి అమూల్యమైన సందేశాలు ఇచ్చారు. జయంతి ఉత్సవాల సందర్భంగా కార్యక్రమాలలో పాల్గొన్న ముక్కలకు అంబేద్కర్ యువ కేంద్రం ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సిఐటియు ఆధ్వర్యంలో.. నాంపల్లి మండల సిఐటియు కార్యాలయంలో ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి సమక్షంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. పసునూరు, కేతేపల్లి, సుంకిశాల మహమ్మదా పురం గ్రామాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల కు స్థానిక నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించి ఆయన సేవలను కొనియాడారు. నాంపల్లి మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో, మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ లలో, అంబేద్కర్ అభిమానులు స్వతంత్రంగా పలుచోట్ల అంబేద్కర్ పూలమాలలు వేసి నివాళులర్పించి వారి సేవలను పలువురు కొనియాడారు.



## అంబేద్కర్ మనందరి వాడు : కొలను శంకర్ రెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మేధావి వర్గానికి చెందిన గొప్ప నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ఉంటూ పార్లమెంటు సభ్యునిగా పోటీ చేస్తున్న అంబేద్కర్ని ఓడించిన ఘనత కొన్ని పార్టీలకు చెందుతుందని తెలిపిన రాష్ట్ర బిజెపి నాయకులు కొలను శంకర్ రెడ్డి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో బిజెపి నాయకులతో కలిసి ఘన నివాళులర్పించిన శంకర్ రెడ్డి. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను లోకసభ ఎన్నికల్లో పోటీ చేసిన అంబేద్కర్ ని ఓడించడమే కాకుండా రాజకీయంగా వాడుకోవడం తప్ప అంబేద్కర్ ను ఏనాడు గౌరవించని పార్టీలు ఉన్నాయని అంబేద్కర్ పేరుతో రాజకీయం చేయడం సిగ్గుచేటని, వాజ్పేయి ప్రధానిగా ఉన్న సమయంలో అంబేద్కర్ కు భారతరత్న అవార్డు ఇచ్చి పార్లమెంట్ ఆవరణలో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టినటువంటి ఘనత బిజెపి పార్టీకే దక్కుతుందని తెలుపుతూ, అంబేద్కర్ పుట్టిన స్థలం, బాల్యం, లండన్ లో విద్యా బ్యాసం చేసిన స్థలం, చనిపోయిన స్థలం, దీక్ష చేసిన ప్రాంతాలను పంచ క్షేత్రాలుగా ప్రధాని మోదీ 100 కోట్ల నిధులతో పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారని, అటువంటి మేధావిని ఒక కులానికో ఒక వర్గానికి సొంతం కాదని అంబేద్కర్ మనందరి వాడని ఈ సందర్భంగా తెలిపారు.



## అంబేద్కర్ కి గణ నివాళి..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడివో మునయ్య అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, అంబేద్కర్ చేసిన త్యాగం చాలా గొప్పదని, ఆయన కృషి వల్లే నేడు మనమంతా సంతోషంగా ఉన్నామని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ యాకుబ్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు..

## అంబేద్కర్ జయంతి వేడుకలను మరిచిన రాళ్ల జనగాం గ్రామపంచాయతీ



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం రాళ్ళ జనగామ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జరపకుండా ఉండటం బాధాకరణమని వాపోతున్నారు. స్వేచ్ఛ వాయువులో నేడు పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కార్యదర్శికి స్వేచ్ఛ నిచ్చిన వ్యక్తి అంబేద్కర్ అలాంటి పంచాయితీ కార్యదర్శి గ్రామపంచాయతీని గాలికొదిలేసినట్టుగా మారింది. రాష్ట్రమంతా అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుతుంటే ఈ గ్రామంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు పరిస్థితి నెలకొంది.రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ కి అవమానం చేయడం సరైనది కాదని ప్రజల్లో మాటలు వినిపిస్తున్నాయి తక్షణమే సంబంధిత అధికారులు గ్రామపంచాయతీ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సమానత్వానికి అంబేద్కర్ మార్గం



**క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ :** భారత రాజ్యాంగ శిల్పి, బహుజన మహానేత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మిర్యాలగూడలో ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక రామచంద్రగూడెం వై జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ప్రాంతీయ వైద్యశాల సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డాక్టర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగం ద్వారా దేశ పౌరులకు లభించిన హక్కులపై ప్రసంగిస్తూ, ఆయన చూపిన మార్గాన్నే అనుసరించాలని, సమానత్వం, స్వాతంత్ర్యం, న్యాయం వంటి విలువలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు.కార్యక్రమంలో ప్రాంతీయ హాస్పిటల్ సిబ్బంది వల్లపుదాస్ శ్రవణ్, పవన్, సోమయ్య, మహేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చౌటుప్పల్ కు మాజీ మంత్రి బాబు మోహన్ రాక



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: మాజీ మంత్రి, ప్రముఖ సినీ హాస్య నటులు పల్లి బాబు మోహన్ ఈనెల 15న మంగళవారం ఉదయం 11.30 గంటలకు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అమ్మ నాన్న అనాథుల ఆశ్రమాన్ని సందర్శించనున్నారు. తన కుమారుడు పి.పవన్ జ్ఞాపకార్థం సమాజంలో పేదరికంతో మగ్గుతున్న దీనులకు విద్య, వైద్యం, ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో రెండు రోజుల క్రితం ప్రారంభించిన "పవన్" బాబూ మోహన్ చారిటబుల్ ట్రస్ట్" కార్యకలాపాల గురించి అక్కడే విలేకరుల సమావేశంలో వివరించడం జరుగుతుంది.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** దళారుల చేతిలో పండించిన ధాన్యాన్ని అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు.సోమవారంమండల కేంద్రంలోని గుండ్ల సింగారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా అందుబాటులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, పండించిన ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వెలుగు సీసీ ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు చురకంటి చంద్రారెడ్డి వాసుదేవరెడ్డి, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మాధవి తదితరులు పాల్గొన్నారు.

## మంచిరేవులలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి




గండిపేట్:(క్రైమ్ మిర్రర్) నార్సింగి మున్సిపాలిటీ మంచిరేవుల ఎక్స్ రోడ్ వద్ద భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఉషారాణి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ %-% "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గమే ఈ దేశానికి ఆశాజ్యోతి. ఆయన సమానత్వం, సమాజసంక్షేమం కోసం చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలవాలి. యువత అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజలు, నేతలు, యువత పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.........

# గొల్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ఫ్లెక్సీలను కూడా బిజెపి నాయకులు ఓర్వడం లేదు...!





**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల కేంద్రంలో గత వారం రోజుల నుండి భారతీయ జనతా పార్టీ నాయకుడు కట్ట మహేష్ అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలు కట్ట మహేష్ అనుచరులు సుమారు ఆరు ఫ్లెక్సీలు రాత్రి 7 గంటల సమయంలో ఫ్లెక్సీలు రాళ్ళతో కొట్టి కత్తితో ఫ్లెక్సీలు చింపడం జరిగింది ఇట్టి దృశ్యాలు ఆలయం వద్ద ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు కావడం జరిగింది. ఇట్టి దృశ్యాలను పరిశీలించి పోలీసు స్టేషన్లో లో పిర్యాదు చేయడంతో పోలీసులు వారిని పోలీసు స్టేషన్ కు తీసుకురావడం జరిగింది వారిని విచారించగా కట్ట మహేష్ ఉద్దేశ పూర్వకంగా చింపమని చెప్పాడు అని వాళ్ళు చెప్పరు విషయం తెలుసుకున్న వెంటనే కట్ట మహేష్ వారితో పోలీసు స్టేషన్ కు రావడం జరిగింది వచ్చిరాగానే అక్కడ ఉన్న దాదాపు 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలతో దురుసుగా నానా బూతులు తిడుతూ ఇంటికి వెళ్ళిపోయాడు వెంటనే అక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు కట్ట మహేష్ ఇంటి వద్దకు రండి అనడంతో కాంగ్రెస్ నాయకులు ఇంటి వద్దకు వెళ్ళడం జరిగింది. ఇంటి దగ్గరికి వెళ్లినటువంటి కాంగ్రెస్ నాయకులను బూతులు తిడుతూ ఇంటిలోపలి వెళ్ళాడు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమాచారం తెలుసుకొని పోలీస్ వారికి సమాచారం అందించి నేను ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుతంగా మాట్లాడుదాం అని వెళ్లడంతో ఆలోపే అక్కడ ఉన్నటువంటి ఇనుప రాడ్డుతో తన ఇంటి అద్దాలు తానే ధ్వంసం చేసుకొని రాజకీయ ఉనికి కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులను బాదనం చేయడం సరైన పద్ధతి కాదు.మేము చేసే సీసీ రోడ్డు పనులకు,కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పథకం బీజేపీ దే అని తప్పుడు ప్రచారాలు చేస్తూ సీసీ రోడ్లు వేసిన ప్రాంతంలో లో ఫోటోలు దిగి ఇది బీజేపీ రోడ్డే అని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీజేపీ నాయకులు ఇలాంటి నీచమైన రాజకీయాలు మానుకొని..ప్రజాహితం కొరకు మన ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ సభ్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నవోదయ విశ్వవిద్యాలయం నెరేళ్ల గ్రామం కు తీసుకువస్తే బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ నిజామాబాద్ కు తీసుకెళ్లినప్పుడు ఇట్టి బీజేపీ జగిత్యాల నాయకులు ఎందుకు అడ్డుకోలేదు మీకు చిత్త శుద్ధి ఉంటే మండల,జిల్లా బీజేపీ నాయకులు నవోదయ విశ్వవిద్యాలయం ను ధర్మపురి తీసుకువచ్చి సంస్కరవంతమైన రాజకీయం చేయగలరు..ఇట్టి కార్యక్రమంలో గొల్లపల్లి ఏఎంసి చైర్మన్ భీమ సంతోష్,వైస్ చైర్మన్ పూరపటి రాజి రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,మాజీ తాజా ఎంపీటీసీ లు,సర్పంచులు,వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

## ఎడిటోరియల్



# తహవ్వూర్ హుస్సేన్ రాణాను అప్పగించడం

## మోడీ దౌత్య విజయానికి ప్రతీక

## ప్రశంసలు కురిపిస్తున్న నెటిజన్లు

ప్రపంచాన్ని వణికించిన ముంబయి ఉగ్రదాడి ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవ్వూర్ హుస్సేన్ రాణాను ఎట్టకేలకు భారత్‌కు తీసుకుని రావడం ఓ రకంగా భారత్ దౌత్య విజయంగా చెప్పుకోవాలి. వివిధ దేశాలతో దౌత్యపరంగా అనుసరిస్తున్న వ్యవహారాలను గమనించినప్పుడు రాణాను అమెరికా అప్పగించడం అన్నది ఓ రకంగా మోడీ దౌత్య విజయంగానే చూడాలి. అలాగే ఎన్ఐఏ చేసిన కృషి కూడా తక్కువేం కాదు. ఈ కారణంగానే రాణను అమెరికా అప్పగించడంతో భారత్‌కు తీసుకొచ్చారు. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీలో ఉన్నాడు. ఈ పరిణామాల నేపథ్యంలో తహవ్వూర్ రాణా కేసుకు సంబంధించి గతంలో ప్రధాని మోదీ చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. 14 ఏళ్ల క్రితం చేసిన ఆ పోస్ట్‌లో రాణా కేసును ఉద్దేశిస్తూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ దౌత్య విధానాలను మోదీ తీవ్రంగా విమర్శించారు. 2011లో ఈ కేసుపై అమెరికా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ముంబయి దాడుల్లో రాణా ప్రత్యక్ష పాత్ర లేదని తేల్చింది. అయితే, ఆ ఘటనకు కారణమైన ఉగ్ర సంస్థకు అండగా నిలిచాడన్న అభియోగాలపై అతడిని దోషిగా తేల్చింది. ఈ తీర్పుపై 2011 జూన్ 10న ప్రధాని మోదీ ట్విటర్ వేదికగా స్పందించారు. ముంబయి దాడుల ఘటనలో తహవ్వూర్ రాణాను అమాయకుడని యూఎస్ ప్రకటించడం.. భారత సార్వభౌమత్వాన్ని అవమానించడమే. మన దేశ విదేశాంగ విధానానికి ఇది భారీ ఎదురుదెబ్బ అని మోదీ ఆనాటి పోస్ట్‌లో రాసుకొచ్చారు. అప్పుడాయన గుజరాత్ సిఎంగా ఉన్నారు. ప్రస్తుతం రాణా అప్పగింత నేపథ్యంలో ఈ పోస్ట్‌ను నెటిజన్లు షేర్ చేస్తూ.. ప్రధాని దౌత్య విధానాలను కొనియాడుతున్నారు. తహవ్వూర్ రాణాను తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం భారీ విజయాన్ని సాధించిందని ప్రశంసిస్తున్నారు. ఇకపోతే రాణా అప్పగింతపై అమెరికా స్పందించింది. ఉగ్రదాడుల బాధ్యులకు తగిన శిక్ష పడేలా భారత్ చేస్తున్న ప్రతి పనికి సుదీర్ఘకాలంగా అమెరికా మద్దతు అందిస్తూ వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పెను సమస్యగా మారిన ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఈ రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. ఆ నిబద్ధతను చాటిచెబుతూ తహవ్వూర్ రాణాను అప్పగించాం అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టమ్మీ బ్రూస్ వెల్లడించారు. అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నుంచి తహవ్వూర్ రాణాను అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రత్యేక విమానంలో గురువారం దిల్లీకి తీసుకొచ్చారు. అనంతరం పటియాల హౌస్ కోర్టులో హాజరుపర్చారు. దీనిపై కోర్టు విచారణ జరిపి రాణాను 18 రోజుల ఎన్ఐఏ కస్టడీకి అప్పగించింది. ఇప్పుడు కస్టడీలో రాణాను ప్రశ్నించడం ద్వారా వివరాలు రాబట్టనున్నారు. ప్రధాని మోదీ ఫిబ్రవరిలో అమెరికా వెళ్లినప్పుడే రాణా అప్పగింతకు మార్గం సుగమమైంది. 14న మోదీతో జరిగిన సమావేశానంతరం సంయుక్త మీడియా సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. భారత్, అమెరికాల మధ్య నేరస్థుల అప్పగింత ఒప్పందం ఉండటంతో రాణాను అగ్రరాజ్యం కస్టడీలో ఉంచింది. అతడి అప్పగింతపై అన్ని కోర్టుల్లో ఎన్ఐఏ విజయం సాధించడంతో తరలింపు సాకారమైంది. రాణాను భారత్‌కు అప్పగించాలని 2023 మే 16వ తేదీన సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ కాలిఫోర్నియా జిల్లా కోర్టు ఆదేశాలిచ్చింది. దానిని నైన్త్ సర్క్యూట్ కోర్టులో పలు లిటిగేషన్లద్వారా అతడు సవాలు చేశాడు. వాటన్నింటినీ కోర్టు తిరస్కరించింది. అనంతరం రిట్ ఆఫ్ సర్టియోరరితోపాటు హెబియస్ పిటిషన్లను, అత్యవసర అప్పీళ్లను యూఎస్ సుప్రీంకోర్టులో రాణా దాఖలు చేశాడు. వాటిని సుప్రీంకోర్టు ఇటీవల తిరస్కరించడంతో అతడి అప్పగింతకు మార్గం సుగమమైంది. రెండు దేశాల మధ్య ఒప్పందం కారణంగా భారత్ సరెండర్ వారెంట్‌ను పొందడంతో రాణాను తరలించడం ప్రారంభమైంది. చివరకు అతడిని భారత్‌కు తీసుకొచ్చి భారత్ భారీ విజయం సాధించింది. తహవ్వూర్ రాణాను దేశానికి తీసుకు రావడాన్ని అతి పెద్ద దౌత్య విజయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇది మోదీ ప్రభుత్వ దౌత్య నైపుణ్యాన్ని, న్యాయంపై నిబద్ధతను తెలియజేస్తుందని షా పేర్కొన్నారు. అయితే రాణా అప్పగింత పక్రియను యూపీఏ హయాంలో ప్రారంభించామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. కానీ మోడీ విదేశాంగ విధానంపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ఇప్పుడు సమాధానం చెప్పాలి.

**2008 ముంబయి దాడుల కుట్రల వెనక ఎవరెవరు ఉన్నారన్నది బయటకు రావాల్సి ఉంది. ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేయం ఉన్నట్లు భారత్ గట్టి ఆధారాలు సేకరించినా పాక్ తోసిపుచ్చింది. అయితే ప్రపంచం ముందు పాక్‌ను దోషిగా నిలబెట్టడంలో భారత్ విజయం సాధించింది. కసబ్ తదితరులను ఉరితీసాక కూడా పాక్ ఉగ్రవాదాన్ని ఎప్పటికప్పుడు ప్రపంచ వేదికలపై భారత్ ఎండగడుతూనే ఉంది. ఇదే క్రమంలో పాక్‌కు కూడా గట్టిగా బుద్ది చెప్పేలా చర్యలు తీసుకునేందుకు వెనకాడడం లేదు. గతంలో పాలకులు పాక్ పట్ల నిర్లిప్తంగా వ్యవహరించారు.**



# కుట్రదారులను పట్టుకోవాల్సిందే !

ఎన్నిమార్లు అవకాశాలు వచ్చినా వదిలేశారు. అవే ఇప్పుడు మనకు శాపంగా మారాయి. పాక్‌తో యుద్ధం, బంగ్లాదేశ్ విముక్తి తదితర సందర్భాల్లో పాక్‌ను తుదముట్టించివుంటే ఇవాళ ఈ దుర్గతి పట్టేది కాదు. తాజాగా ఇప్పుడు తహవ్వూర్ రాణాను రప్పించడంలో భారత్ కృషి మరువలేనిది. ఇదే సందర్భంలో రాణా నుంచి వివరాలు సేకరిస్తే..ముంబై దాడుల వెనక ఉన్న పెద్ద తలకాయల పేర్లు బయటపడగలవు. అయితే రాణా అంత సులువుగా బయటపడతాడని అనుకోవడానికి లేదు. ఇకపోతే భారత్ పట్ల నరనరాన వ్యతిరేకతను నింపుకున్న రాణా ముంబై దాడుల కోసం ఎంతగా తెగించాడన్నది ప్రపంచ దేశాలతో పాటు పాక్‌కు కూడా అర్థం అయివుంటుంది. ముంబై దాడుల వెనక ఉగ్రవాదులుగా మారిన ఇద్దరు స్కూల్ ఫ్రెండ్స్ మాస్టర్ మైండ్స్‌గా వ్యవహరించారు. 166 మంది ప్రాణాలు పొట్టన పెట్టుకొన్నారు. అమెరికా చట్టాల్లోని లొసుగుల్ని వాడుకొని భారత్‌కు దొరక్కుండా తప్పించుకోవాలని విశ్వప్రయత్నం చేశారు. చివరికి ఒకరిని జాతీయ దర్యాప్తు సంస్థ భారత్‌కు తీసుకొచ్చింది. మరొకరు అమెరికా జైల్లోనే ఇప్పటికీ ఉన్నాడు. వారిద్దరే తహవ్వూర్ రాణా, డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ. వీరిద్దరి వయస్సు 64 ఏళ్లు. వీరిని గుర్తించి ఇరికించడం లో ఎన్ఐఏ తీవ్రంగా కృషి చేసింది. వీరిద్దరూ పాక్‌లోని హసన్‌అబ్దుల్‌లోని సైనిక అకాడమీ అయిన క్యాడెట్ కాలేజ్ (సీసీహెచ్)లో చదువుకున్నప్పటి నుంచి మిత్రులు కావడం, తరవాత ఉగ్రవాదులు గా మారడం గమనించాలి. ఇక్కడ బోర్డింగ్ స్కూల్, కాలేజ్ నిర్వహిస్తున్నందున వీరిద్దరూ ఇక్కడ చేరారు. తరవాత మిత్రులుగా మారారు. 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటాయి. వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వీటిలోకి ఎంపిక చేస్తారు. డేవిడ్ హెడ్లీ పాకిస్థానీ దౌత్యవేత్త, బ్రాడ్‌కాస్టర్ అయిన దావూద్ సయ్యద్ గిలానీ, ఓ అమెరికా జాతీయురాలికి పుట్టాడు. ఆ తర్వాత గిలానీ కుటుంబం పాక్‌కు వలస వెళ్లింది. అక్కడే హెడ్లీ సీసీహెచ్‌లో చేరాడు. ఇక తహవ్వూర్ రాణా 1961లో ఓ హైస్కూల్ ప్రిన్సిపల్ కుటుంబంలో జన్మించాడు. ఇతడూ సీసీహెచ్‌లోనే చేరాడు. అక్కడే తొలిసారి హెడ్లీ-రాణా మిత్రులుగా మారారు. అక్కడి నుంచే వారి ఉగ్రరచనలకు బీజం పడిందని చెప్పాలి. ఆ తర్వాత కాలంలో హెడ్లీ తల్లితో కలిసి అమెరికా లోని ఫిలడెల్ఫియాకు వెళ్లిపోయాడు. అక్కడ అతడు మాదక ద్రవ్యాల వ్యాపారం, కీలక సమాచారాన్ని ఏజెన్సీలకు విక్రయించేవాడు. పాక్‌లో లష్కరే, సైన్యానికి, ఇటు- అమెరికాలోని సీఐఏకు ఇన్ఫర్మేషన్ చేరవేసేవాడు. మరోవైపు రాణా పాక్ ఆర్మీ మెడికల్ కోర్‌లో కెప్టెన్ హోదాలో పని చేశాడు. 1997లో ఆర్మీని వదిలేసి.. భార్యతో కలిసి కెనడాకు వలసవెళ్లి 2001 నాటికి పౌరసత్వం సంపాదించాడు. టొరెంటోలో 'ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్ సర్వీస్' పేరిట ఓ సంస్థను స్థాపించాడు. ఆ తర్వాత దాని కార్యాలయాలను చికాగో, న్యూయార్క్‌ల్లోను తెరిచాడు. ఈ కంపెనీ ముసుగులోనే అతడు ముంబయి దాడులకు కుట్రను అమలు చేశాడని బహిర్గతం అయ్యింది. 2006 నుంచి ముంబయి దాడులకు కుట్ర రచన మొదలైంది. ఇవన్నీ కూడా ఎన్ఐఏ సేకరించగలిగింది. అదే ఏడాది హెడ్లీ తొలిసారి ముంబయిని సందర్శించాడు. అప్పుడు మెస్సర్స్ ఇమిగ్రేషన్ లా సెంటర్ పేరిట ఓ కార్యాలయం ఏర్పాటుకు ఆర్‌బీఐకు పత్రాలు సమర్పించాడు. వీటిపై రేమాండ్ జోసఫ్ శాండర్స్ అనే వ్యక్తి సంతకాలున్నాయి. ఇది రాణాకు చెందిన ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్‌కు అనుబంధంగా పనిచేసింది. ఇందుకోసం టార్డియో ఏసీ మార్కెట్‌లో ఆఫీస్ స్పేస్ తీసుకొన్నాడు. భారత్ వచ్చినప్పుడు దానిని స్థావరంగా వాడుకొన్నాడు. మొత్తం ముంబయిలో ఎనిమిది సార్లు పర్యటించి రెక్కీలు నిర్వహించాడని ఎన్ఐఏ పసిగట్టింది. దాడులకు రెండు వారాల ముందు రాణా స్వయంగా భారత్‌కు వచ్చాడు. అతడు ఫైవ్‌స్టార్ హోటల్ పొవాయ్‌లో దాదాపు 10 రోజుల పాటు తిష్ఠ వేసి కుట్రలు పన్నాడు. డేవిడ్ హెడ్లీకి అవసరమైన వీసాను రాణానే ఇప్పించినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ వెల్లడించింది. ఇందుకోసం అతడి పేరు, తండ్రి వివరాలను తప్పుగా చూపించారు. ముంబయిలో తన ఎనిమిది రెక్కీల సందర్భంగా హెడ్లీ నిరంతరం రాణాతో టచ్‌లో ఉన్నాడు. ఇందుకోసం 231 ఫోన్‌కాల్స్ చేశాడని ఎన్ఐఏ గుర్తించింది. అతడు చేసిన సాయానికి ప్రతిగా..పాక్ ఐఎస్ఐ అధికారులతో మాట్లాడి ఓ డీల్ కుదిర్చాడు. రాణా పాకిస్థాన్‌ను సందర్శించడానికి వీలుగా అతడికి మేజర్ ఇక్బాల్‌ను పరిచయం చేశాడు. దీంతో ఆ మేజర్ రాణాతో మాట్లాడినట్లు తేలింది. భారత్‌లో ఉన్నప్పుడు నేరుగా పాక్‌కు కాల్స్ చేయొద్దని హెడ్లీకి స్పష్టమైన ఆదేశాలున్నాయి. ముంబయి దాడుల తర్వాత కూడా హెడ్లీ-రాణా టచ్‌లో ఉన్నారు. ఇక విజయ వంతంగా ముంబయిలో మారణహోమం సృష్టించినందుకు ఉగ్రవాది లష్కరే సాజిద్‌ను రాణా అభినందిం చాడు. ఈ దాడిలో మరణించిన ఉగ్రవాదులకు పాక్ అత్యున్నత పురస్కారం నిషాన్ ఈ హైదర్ ఇవ్వాలని హెడ్లీ వద్ద రాణా వ్యాఖ్యానించాడు. భారతీయులకు అలా జరగాల్సిందేనని కూడా వ్యాఖ్యానించాడు. 2009 అక్టోబర్ 3న చికాగో అంతర్జాతీయ విమానాశ్రయంలో హెడ్లీని ఎఫ్‌బీఐ అరెస్టు చేయడంతో ఇద్దరి స్నేహం ముగిసింది. అతడు సీఐఏకు పని చేస్తున్నా.. తరచూ పాక్‌కు వెళ్లి రావడంపై అమెరికా నిఘా సంస్థ కన్నేసింది. డెన్మార్క్‌లోని కోపన్‌హెగన్‌లో ఉగ్రదాడికి కుట్ర పన్నుతున్నట్లు అతడిపై అనుమానాలు ఉన్నాయి. అప్పటికే హెడ్లీని తమకు అప్పగించాలని భారత్ అమెరికాను కోరుతోంది. ఆ తర్వాత కొన్ని నెలలకే రాణాను కూడా డెన్మార్క్ కుట్ర కేసులో అరెస్టు చేశారు. ఈ నేరం నిరూపితమైనా.. భారత్‌లో ముంబై దాడుల కుట్ర అభియోగాలు మాత్రం వీగిపోయాయి. ఈ విచారణ సందర్భంగా తనను హెడ్లీ ఇందులోకి లాగాడని రాణా చెప్పాడు. డెన్మార్క్ కుట్ర కేసులో రాణాకు వ్యతిరేకంగా హెడ్లీ కూడా సాక్ష్యం చెప్పడంతో ఈ కేసులో రాణాకు 14 ఏళ్ల జైలు శిక్ష పడింది. అతడు 2020 కొవిడ్ సమయంలో విడుదలయ్యాడు. ఆ మర్నాడే అతడిని అరెస్టు చేయడానికి నేరగాళ్ల అప్పగింత ఒప్పందం మేరకు అమెరికా వారెంటు కోరింది. దాదాపు ఐదేళ్లు వివిధ దశల్లో జరిపిన న్యాయపోరాటం తర్వాత అతడు విచారణను ఎదుర్కోవడానికి భారత్‌కు తీసుకొచ్చారు.మొత్తంగా ఎన్ఐఏ చేసిన కృషి సాహససోపేత మైనదని చెప్పాలి. ఇది ఓ అరకంగా అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్టను పెంచేదే. రాణ నోరు మెదిపితేనే విషయాలు, వివరాలు బయటకు వస్తాయి. అప్పుడే మనకు విజయం దక్కుతుంది.

# ట్రంప్ విధ్వంసం

'గ్రేట్ డిక్టేటర్' చిత్రంలో హిట్లర్ పాత్రధారిగా అభినయించిన చార్లీ చాప్లిన్ గ్లోబ్‌తో ఇష్టానుసారం ఆటలాడుకుంటున్న దృశ్యం ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. కేవలం రెండేళ్లలో మీరు ప్రపంచానికే చండశాసనుడు కావొచ్చని చెప్పిన సలహాదారును... తనకు కాసేపు ఏకాంతం కావాలని బయటకు పంపి ఆ గ్లోబ్‌తో రకరకాల విన్యాసాలు చేస్తాడు. చివరికది మొహమ్మీదే భళ్లున బద్దలుకావటంతో ఆ ముచ్చట ముగుస్తుంది. జాత్యహంకారం తలకెక్కి ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకోవాలని కలలుగన్న హిట్లర్‌పై అది తిరుగులేని వ్యంగ్యాస్త్రం. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు అలాంటి ఆశలేం లేవుగానీ... వర్తమాన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అమరికను తలకిందులు చేయాలన్న సంకల్పం... అందువల్ల అమెరికా భారీగా లాభపడుతుందన్న మూఢ విశ్వాసం ఆవరించినట్టుంది. పర్యవసా నంగా గత గురువారం నుంచి అంతర్జాతీయ మార్కెట్లన్నీ అధోగతిలో పయనిస్తున్నాయి. ట్రంప్ విధించిన ప్రతిచర్య సుంకాలతో మాంద్యం ముప్పు తప్పదన్న భయం వెన్నాడుతుండగా ప్రధాన ఈక్విటీల విచ్చలవిడి అమ్మకాలతో మార్కెట్లు పతనమవుతున్నాయి. మన బీఎస్ఈ, నిఫ్టీల్లో ఒక్క రోజులో రూ. 14 లక్షల కోట్ల సంపద ఆవిరైందని చెబుతున్నారు. ఆఖరి క్షణంలో స్వల్పంగా కోలుకో వటం వల్ల ఇక్కడితో ఆగింది గానీ రేపన్నరోజు బాగుంటుందన్న భరోసా చాలామందికి లేదు. దేన్నయినా తట్టుకోగల సామర్థ్యమున్న మన ఆర్థిక వ్యవస్థవల్ల త్వరలోనే సాధారణ స్థితి ఏర్పడగల దని చెబుతున్న నిపుణులూ ఉన్నారు. అంతర్జాతీయంగా అయితే ఎక్కడా ఆశారేఖ కనబడటం లేదు.

డాలర్ బలహీనపడటం, చమురు ధరలు పడిపోవటంలాంటి పరిణామాలన్నీ కేవలం మదుపరుల్లో



తాత్కాలికంగా అలుముకున్న నిరాశా నిస్పృహల వల్లే అని నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరు. చిత్రమేమంటే... ఇంత జరుగుతున్నా ఈ సంక్షోభాన్ని తాత్కాలికమైనదిగానే ట్రంప్ పరిగణిస్తు న్నారు. తానిచ్చిన డోస్ పనిచేయటం మొదలెట్టాక అమెరికా ఆర్థిక వ్యవస్థ శరవేగంతో ఎదుగుతుందని విశ్వసిస్తున్నారు.

ఇదంతా చూస్తూ కూడా అధికార రిపబ్లికన్లు నోరెత్తరు. విపక్ష డెమాక్రాట్లూ మౌనంగానే ఉంటారు. సాధారణ ప్రజానీకం 'హ్యాండ్సాఫ్ ట్రంప్' అంటూ వేలాదిగా రోడ్లపైకొస్తున్నారు. మొత్తానికి ప్రపంచీకరణ కళ్లముందు కుప్పకూలుతోంది. ఈ ప్రపంచీకరణలో భాగస్వాములు కావటానికి ససేమిరా అన్న వర్ధమాన దేశాల పాలకులను నయానో భయానో దారికి తెచ్చి అక్కడి వనరులన్నిటినీ అమె రికా ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఎడాపెడా వాడుకున్న అమెరికా... ట్రంప్ ఏలుబడి వచ్చాక దానికి విరుద్ధమైన పోకడలకు పోతోంది.

ఇన్నేళ్లుగా అమెరికాను అన్ని దేశాలూ దోచుకున్నాయని ఎదురు ఆరోపిస్తోంది. గతవారం 'అమెరికా విముక్తి దినం' రోజున మిత్రులు, ప్రత్యర్థులన్న విచక్షణ కూడా లేకుండా సుంకాల మోత మోగించేందుకు ట్రంప్ అధ్యక్షుడికి వుండే 'ఎమర్జెన్సీ' అధికారాలను వినియోగించుకున్నారు. కేవలం యుద్ధ సమయాల్లో వాడుకోవాల్సిన ఈ అధికారాలను రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా ఆయన చేజిక్కించుకున్నా అమెరికన్ కాంగ్రెస్‌గానీ, ఇన్నాళ్లుగా స్వేచ్ఛా వాణిజ్యాన్ని ప్రోత్సహించిన రిపబ్లికన్లు గానీ, బహుళజాతి కార్పొరేషన్లు గానీ నోరెత్తక పోవటం ఆశ్చర్యకరం. కేవలం కెనడాపై విధించిన అదనపు సుంకాలను రద్దు చేయటం వంటి పరిమిత చర్య మినహా సెనేట్ మౌనంగా ఉండిపోయింది.

ఈమాత్రం చర్యను కూడా ట్రంప్ మద్దతుదారులు సహించలేకపోతున్నారు. మాదకద్రవ్య ముఠాలను అదుపు చేయటా నికి విధిస్తున్న సుంకాలను వ్యతిరేకిస్తారా అంటూ బ్లాక్‌మెయిల్‌కు దిగుతున్నారు. ఈ సుంకాల విధింపు గుడ్డెద్దు చేలో పడిన చందాన ఉన్నదని జనాభా పెద్దగాలేని హెర్డ్ అండ్ మెక్‌డోనాల్డ్ ద్వీపాల వంటి అతి చిన్న ప్రాంతాలను సైతం వదలని తీరు గమనిస్తే తెలుస్తుంది.

ప్రపంచంలో అమెరికా స్థానాన్ని కైవసం చేసుకుని, అగ్రగామిగా నిలబడాలని దశాబ్దాలుగా చైనా పథకాలు పన్నుతోంది. ట్రంప్ దాన్ని వేగవంతం చేశారు. సుదీర్ఘకాలం నిర్మించుకున్న అనుబంధం కారణంగా ఇన్నాళ్లూ పాశ్చాత్య ప్రపంచం అమెరికాను సమర్థిస్తూ పోయింది. కెనడా, బ్రిటన్, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా వంటివన్నీ అమెరికా ఏం చేసినా అది లోకకల్యాణం కోసమే నన్నట్టు వంతపాడాయి. ఇలాంటి అనుకూలతలు లేని కారణంగానే పూర్వపు సోవియెట్ అయినా, ప్రస్తుత రష్యా అయినా, చైనా అయినా దీటుగా నిలబడలేకపోయాయి. కానీ ట్రంప్ దాన్ని కాస్తా మార్చేశారు. కెనడా కొత్త ప్రధాని మార్క్ కేర్నీ మాటల్లో చెప్పాలంటే 'అమెరికా ఇక విశ్వసించదగ్గ భాగస్వామి కాద'ని తేలిపోయింది. జర్మనీ చాన్సలర్ కాబోతున్న ఫ్రెడరిక్ మెర్జ్ అయితే ఇంకాస్త ముందుకుపోయారు. అమెరికా నుంచి యూరప్ స్వాతంత్ర్యాన్ని సాధించాలని పిలుపు నిచ్చారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 15-4-2025


# బీజేపీ ఆధ్వర్యంలో అంబెడ్కర్ జయంతి

## మోడీజీ హాయంలోనే అంబెడ్కర్ కు అరుదైన గౌరవం..



**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్:** క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి: పెగడపెల్లి మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో అంబెడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబెడ్కర్ గొప్ప జాతీయవాది అని నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో భారత రాజ్యాంగంలో 370 ఆర్టికల్ మరియు లౌకికవాదం అనే అంశాలను పొందుపరచాలని కోరినప్పుడు అది జాతీయ సమైక్యతకు భంగం కలిగిస్తుందని ముందే ఉహించి తిరస్కరించిన గొప్ప జాతీయవాదని అన్నారు. కానీ కొంతమంది లౌకికవాదం ముసుగులో అంబేద్కర్ ను అవమానిస్తున్నారని అన్నారు.అంబెడ్కర్ అప్పటి ప్రధాని నెహ్రూతో విభేదించడం వల్లనే 1952 లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో నెహ్రూ అంబెడ్కర్ గారికి కాంగెస్ టికెట్ ఇవ్వకుండా తన ఇంట్లో పని మనిషిని పోటీకి దింపి వ్యతిరేక ప్రచారం చేసి అంబెడ్కర్ ను ఒడిస్తే అంబెడ్కర్ లాంటి మేధావులు చట్టసభల్లో అవసరం అని భావించిన డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్ మద్దతుతో రాజ్యసభకు పంపించింది అన్నారు.గత ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలంటూ అంబెడ్కర్ ను అవమానించారని అన్నారు.అందుకే కాంగ్రెస్ బిఆరెస్ పార్టీలకు అంబెడ్కర్ గురించి మాట్లాడే నైతికహక్కు లేదన్నారు.2014 సంవత్సరంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాతనే అంబెడ్కర్ గారి చిత్రపటాన్ని పార్లమెంటు సెంట్రల్ హాల్ లో ఆవిష్కరించారని వారు పుట్టిన, చదివిన, మరణించిన తదితర అయిదు ప్రదేశాలను పంచతీర్థాలుగా అభివృద్ధి పరిచి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్ది అరుదైన గౌరవం ఇచ్చారని అన్నారు.అంతేకాకుండా అంబెడ్కర్ జయంతిని ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి చేత ఆమోదింపజేసిన ఘనత మోడీగారిదేనని అన్నారు. అంబెడ్కర్ ఆశయాలను తూ.చ తప్పకుండా పాటిస్తూ రాజ్యాంగ బద్ధమైన పరిపాలనా అందిస్తున్నారని అందుకే రాజ్యాంగానికి లోబడి 370 ఆర్టికల్ ట్రిపుల్ తలాక్ లాంటివి నిషేధించి పెద్దనోట్లు రద్దుచేసి తీవ్రవాదాన్ని మట్టు బెట్టారని అన్నారు.1949 నవంబర్ 26న భారత పార్లమెంట్ చేత ఆమోదించబడి 1950 జనవరి 26 రోజున భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది కాబట్టి నవంబర్ 26రోజును భారత జాతీయ రాజ్యాంగ దినోత్సవంగా 2015లో బీజేపీ ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని అంబెడ్కర్ కు అరుదైన గౌరవం ఇచ్చిందన్నారు. అంబెడ్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఏర్పాటైనా తెలంగాణ రాష్ట్రంలో గత ముఖ్యమంత్రి ఏనాడు అంబెడ్కర్ చిత్రపటానికి కనీసం దండవేసి దండం పెట్టిన పాపానా పోలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముస్లింల మెప్పు కోసం తెచ్చిన వక్ఫ్ బోర్డు చట్టం అంబెడ్కర్ రాసిన రాజ్యాంగంలో లేదని అందుకే వక్ఫ్ బోర్డు చట్టానికి సవరణ చేశారని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి అంబెడ్కర్ అంటే గిట్టదు కాబట్టే 1993లో భారతరత్న ప్రకటించి ఇవ్వకుంటే మోడీజీ ప్రధాని అయ్యాకే భారతరత్న అందజేసి అంబెడ్కర్ గౌరవాన్ని కాపాడరని అన్నారు.అడుగడుగునా అంబెడ్కర్ ను అవమానించిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అత్యధికసార్లు సవరించి జై భీమ్ జై సంవిధాన్ అంటూ కొత్త నాటకానికి తెరదీస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని దుయ్యబట్టారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి మండల నాయకులు తోడేటి గట్టయ్య, తడగొండ శ్రీనివాస్, పెద్ది బీరయ్య,గనంతుల పరశు రామ్, కడారి జనార్దన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు అర్పించిన ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):డా.బీ.ఆర్ అంబెడ్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లెలగూడ చెరువు కట్ట సమీపంలో ఉన్న డా. బి. ఆర్ అంబేద్కర్ విగ్రహమునకు మరియు అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించిన ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ వంటేరు నర్సింహ్మా రెడ్డి, కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి, శాంతమూర్తి, హరిబాబు, వెంకటయ్య,శివకుమార్, ఓం కుమార్, సుధా కేశవ్, పద్మ చారి, వెంకటేశ్వర్లు, శ్రావణ్ కుమార్ రెడ్డి, వర్మ, ఈ ఉత్సవాలకు ఫెడరేషన్ ను ఆహ్వానించిన ఉత్సవ కమిటీ సభ్యులు గజ్జల రామచందర్, శ్రీను, గడ్డం జగన్, గౌరీ శంకర్, దండు మహేందర్ కి ఫెడరేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అసమానతలు లేని సమాజమే అంబేద్కర్ ధ్యేయం : యేల్మేటి అమరేందర్ రెడ్డి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బండగ్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని బండగ్పేట్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుమార్ ఆధ్వర్యంలో మరియు బాలాపూర్‌లో గుండే రాఘవేంద్ర నేతృత్వంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమం సందర్భంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించిన టిపిసిసి కార్యదర్శి యేల్మేటి అమరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం అందించేందుకు అంబేద్కర్ కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు విజయ్, బాలకృష్ణ, రామస్వామి అంజనేయులు, రాజేష్ ఠాకూర్, గుండే రాఘవేంద్ర, గుండే నాగార్జున, ఎం.సి. శేఖర్, దయానంద్, పవన్ కుమార్, శంకరయ్య, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు అమృత నాయుడు, ఇంద్రా, అన్నపూర్ణ హాజరయ్యారు.

## రైతుకు భరోసా కల్పించడంలో ప్రభుత్వం విఫలం



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని మొట్లగూడెం గ్రామానికి చెందిన రైతు యాలం నర్సింహరావుకు పంట నష్టం జరిగిన వెంటనే ప్రభుత్వం,అధికారులు స్పందించి పంట నష్టాన్ని పరిశీలించి రైతుకు భరోసా కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు.సోమవారం మొట్లగూడెం గ్రామంలో నర్సింహరావు అంత్యక్రియలకు హాజరై పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.అనంతరం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మణ్ బాబు మాట్లాడారు. నర్సింహరావు కుటుంబానికి ప్రభుత్వం రూ,25 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారాలు చేస్తుందని మండిపడ్డారు.లక్ష్మణ్ బాబు వెంట మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ, పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్, ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ , మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా నాయకులు తాటి కృష్ణ,మాజీ జడ్పీటీసీ తుమ్మల హరిబాబు ,మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు,,బీఆర్ఎస్ పార్టీ నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య,నరేందర్, పూజారి శ్రీను,శ్రీనివాస్ చారి,యాలవర్తి శ్రీనివాస్,గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉడుగుల శ్రీనివాస్, తుక్కని శ్రీనివాస్,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గుడివాడ శ్రీహరి పార్టీ కార్యకర్తలు ఉన్నారు.





## రక్తదానం ప్రాణదానం - 150 మంది యువత రక్తదానం చేసిన శిబిరం విజయవంతం

**తలసేమియా బాధితులకు భరోసాగా 150 యునిట్లు రక్తదానం"**

**యువత శ్రద్ధతో ముందుకొచ్చిన రక్తదాన శిబిరం"**

**రక్తదాన శిబిరానికి విశేష స్పందన"**

గండిపేట్: (క్రైమ్ మిర్రర్ ) రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానంపై అపోహలు వీడి, నిర్భయంగా ముందుకు రావాలని శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి ప్రతినిధులు పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్, మణికంఠ హిల్స్, ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో, తలసేమియా బ్లడ్ బ్యాంక్ సహకారంతో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో 150 మందికి పైగా యువత రక్తదానం చేశారు. సేవా కార్యక్రమాల పట్ల యువత చూపించిన ఉత్సాహం అభినందనీయమని కమిటీ సభ్యులు తెలిపారు. రక్తదానం వల్ల అనేకమంది ప్రాణాలు కాపాడవచ్చని, ఇది ఒక గొప్ప సేవా కార్యక్రమమని వారు అన్నారు.ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ "రక్తదానం చేయడం ద్వారా ఎవరైనా నిస్వార్థంగా ఒకరిని కాపాడే శక్తిని పొందుతారు. తలసేమియా, ఇతర అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంత కీలకంగా మారుతుందో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలన్న భావనను యువతలో మరింతగా పెంపొందించాలి."ఈ శిబిరాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన తలసేమియా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, అయ్యప్ప స్వామి సేవా సమితి ప్రతినిధులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## సమానత్వం, స్వేచ్ఛ వంటి మౌలిక హక్కులతో ప్రజలంతా సమానమేనని చాటిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్

**గొప్ప సామాజికవేత్త, రాజనీతిజ్ఞుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్**

**తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14 (క్రైమ్ మిర్రర్) :** సమానత్వం, స్వేచ్ఛ వంటి మౌలిక హక్కులతో ప్రజలంతా సమానమేనని చాటిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలంగాణ ఎన్ఎస్ యుఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం డివిజన్ సూరారం ప్రధాన రహదారిలోని డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ భవన్ నందు నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎన్ ఎస్ యు ఐరాష్ట్ర మాజీ అధ్యక్షుడు కూన రాఘవేంద్ర గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రితీష్ రావు హాజరై బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు ఎత్తే అర్హత బీజేపీ నేతలకు లేదని, ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా అంబేద్కర్ ను అవమానించారు. దేశం యావత్ బీజేపీ నేతల తీరును, అహంకారాన్ని, నిరసించాయి. దేశ ప్రజలంతా నిరసనలు వ్యక్తం చేయడం, రాజకీయంగా విమర్శలు రావడంతో బీజేపీ మళ్ళీ అంబేద్కర్ జపం పట్టుకుందని, ఎన్ని జిమ్మిక్కులు చేసినా మీరు రాజ్యాంగ వ్యవస్థలను, రాజ్యాంగ నిర్మాతను ఏ విధంగా అవహేళన చేస్తున్నారో దేశ ప్రజలంతా చూస్తున్నారు. ఇప్పుడు అంబేద్కర్ విగ్రహాలకు బీజేపీ నేతలు పాలాభిషేకం చేయడం, శుద్ధి చేయడం విడ్డూరంగా ఉంది. ముందు అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పించాలి. ఆ తర్వాత అంబేద్కర్ విగ్రహాలకు శుద్ధి కార్యక్రమం చేయాలని అన్నారు.

## ఒక మార్గదర్శకంగా నిలిచిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి**



గండిపేట్(క్రైం మిర్రర్): భారత దేశానికి ఒక మార్గదర్శకంగా నిలిచిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకోని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన నాయకుడు అంబేద్కర్ అని కోనియాడారు. అనేక దేశాల రాజ్యాంగాలను అద్యాయనం చేసి భారతదేశానికి అత్యున్నతమైన రాజ్యాంగాన్ని రచించారన్నారు. అణగారిన వర్గాలహక్కుల కోసం, విద్యా హక్కు, మహిళా సమానత్వం కోసం, అడ్డంకులు లేని సమాజ నిర్మాణం కోసం ఎంతో కృషి చేశారన్నారు. జ్ఞానం, సంఘటనం, పోరాటం అనే ఆయన నినాదం ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి, సూర్యం, జీవన్‌దాస్, నోముల రాముయాదవ్, రఘు యాదవ్, బండ రాజేష్‌యాదవ్, మైసిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అరుణ్‌ముదిరాజ్, సురేష్‌ముదిరాజ్, చిరంజీవి, ఉప్పల శ్రీను, అశోక్‌కుమార్, ఈశ్వర్ నేత, సునీల్, వెంకటేష్ నేత, భాస్కర్ నేత, గిరిబాబు, ప్రదీప్, మహేందర్, జీవన్, యాదగిరి, శేఖర్‌యాదవ్, శరత్‌గౌడ్, శ్రావణ్‌కుమార్, మల్లేష్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## మాదిగల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**కోదాడ ఏప్రిల్ 14 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మర బండ పాలెం స్థానిక రెండో వార్డ్, నాలుగో వార్డు లలో అంబేద్కర్ యూత్, మాదిగల ఆధ్వర్యంలో భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాతకాలనీ కొత్త కాలనీలలో అంబేద్కర్ చిత్రపటానికి అంబేద్కర్ యూత్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతోపాటు సాంఘిక,ఆర్థిక,రాజకీయ సమ న్యాయం ఉండాలని తన జీవితాన్ని అంకితం చేసిన రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డా.బీఆర్.అంబేద్కర్ అని కొనియాడారు, యువత అంబేద్కర్ ఆశయాలను సాధించిన నాడే మనం ఆయనకు ఇచ్చే ఘన నివ్వాలని తెలిపారు, అలాగే త్వరలో కొత్త కాలనీ పాత కాలనీలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి తీసుకువచ్చిన విగ్రహాలను తమ్మర గ్రామములో పెద్ద ఎత్తున బైకు ర్యాలీలతో డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు ఊరేగింపులో పెద్ద ఎత్తున యువత మహిళలు జై భీమ్ నినాదాలతో నీలిమి జెండాలను చేత భూని కదం తొక్కారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ యూత్ సభ్యులు మహిళలు యువతి, యువకులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు అనంతరం పాత కాలనీలో కొత్త కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు


## విద్యాశాఖ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



వాజేడు, ఏప్రిల్ 14, క్రైమ్ మిర్రర్ న్యూస్: అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా వాజేడు మండల విద్యా వనరుల కేంద్రం నందు మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంఈఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ అడుగు జాడలో నడుస్తూ... ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మండల సమన్వయకర్త నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపు

### నాగారం యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత



వాజేడు, ఏప్రిల్ 14, క్రైమ్ మిర్రర్ న్యూస్: ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని వాజేడునాగారం గ్రామానికి చెందిన యాలం హనుమంతరావు అనే వ్యక్తికి యాక్సిడెంట్ జరిగి పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు హనుమకొండలోని అజార హాస్పిటల్ కు తీసుకువెళ్లగా పరీక్షించిన వైద్యులు ఐసీయూలో అడ్మిట్ చేసుకొని అతని చికిత్సకు 8 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలపడంతో ఆ కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితి బాగలేదని గమనించిన వాజేడునాగారం యూత్ సభ్యులందరూ ఇంటింటికి తిరిగి 55వేల రూపాయలు వసూలు చేసి హనుమంతరావు కుటుంబానికి ఆర్థిక సహాయంగా సోమవారం అందజేశారు. మానవత దృక్పథంతో దాతలు యాలం శ్రావణి అనే వ్యక్తి ఫోన్ పే నెంబర్ 7036716081 కు ఆర్థిక సాయం చేయాలని ఆ నిరుపేద కుటుంబ సభ్యులు కోరారు.

## ప్రభుత్వ వైద్యశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు

వాజేడు, ఏప్రిల్ 14, క్రైమ్ మిర్రర్ న్యూస్: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని వాజేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మధుకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి మధుకర్ మాట్లాడుతూ అంబేద్కర్ బావి భారత ఫల ప్రదాత అని, అమూల్యమైన రాజ్యాంగ నిర్మాణంతో తరతరాలుగా లబ్ధి పొందుతున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, స్టాఫ్ నర్స్ మంగ, మానస, అనుష, వైద్యశాలకు వచ్చిన పేషెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



## కట్ట మహేష్ ప్రజాదరణ చూసి ఓర్వలేకనే భౌతిక దాడి చేసిన కాంగ్రెస్ నాయకులు



### బీజేపీ జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు

జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్): గొల్లపల్లి మండల కేంద్రంలో నిన్నటి రోజున కాంగ్రెస్ గుండాల చేతిలో దాడి జరిగిన కట్ట మహేష్ ఇంటినీ పరిశీలించి పార్టీ కార్యకర్తలను పరామర్శించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కట్ట మహేష్ ఇంటి మీద జరిగిన దాడిని బీజేపీ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుంది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం యొక్క వైఫల్యాలను మండల కేంద్రం లో జరుగుతున్న దౌర్జన్యాలను అక్రమాలను ప్రశ్నిస్తూ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న కట్ట మహేష్ మరియు కార్యకర్తలు అయినా కళ్యాణ్,వెంకటేష్ లపైన దాడి చేసి తీవ్రంగా కొట్టడం జరిగింది.అలాగే ఇంట్లో ఆడవాళ్ళను కూడా చూడకుండా చేయి చేసుకోవడం వారి యొక్క ఈర్ష్య, అహంకరాలను ప్రతీక అని అన్నారు.ఇంకోసారి భాజపా నాయకులు,కార్యకర్తల మీద దాడి చేస్తే రాబోవు రోజుల్లో పరిణామాలు తీవ్రంగా ఉంటాయి అని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ తీవ్రంగా చర్యలు తీసుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు మాజీ కన్వీనర్ కస్తూరి సత్యం ఓరుగంటి చంద్ర శేఖర్ మర్రిపెల్లి సత్యం.

## పేద ప్రజల గుండెచప్పుడు అంబేద్కర్

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్



క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మిర్యాలగూడలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అంబేద్కర్ ఒక వ్యక్తి కాదని, భారతదేశ పేద ప్రజల గుండెచప్పుడు," అని అభివర్ణించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంలో కుల వివక్షను నిర్మూలించేందుకు, దళిత, బడుగు వర్గాలకు న్యాయం జరిగేలా ఓటు హక్కు సాధించేందుకు అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు."అగ్రవర్ణ ఆధిపత్యం ఎదురైనా, సమాజంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ చేసిన కృషి ఆదర్శప్రాయమైనది. ఆయన కారణంగా నేడు పేద, బడుగు, బలహీన వర్గాలు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో ముందుకు సాగుతున్నాయి," అని తమ్మడబోయిన అర్జున్ పేర్కొన్నారు.అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మారం శ్రీనివాస్, అంజి గౌడ్, దాసరాజు జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ కు నివాళులు అర్పించిన జర్నలిస్టులు



క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి: మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా జయంతి వేడుకలను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ మండల అధ్యక్షులు, కార్యదర్శు షేక్ రసూల్, దర్శనం రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో సాక్షి నాగరాజు, ఈనాడు రవి, క్రైమ్ మిర్రర్ అంజి, ఆంధ్రజ్యోతి సైదులు, వార్త సురేందర్, దిశా రాజు, సామాజిక తెలంగాణ శ్రీనివాస్, ప్రజా ప్రతిభ శ్రవణ్, క్విట్ టుడే భరత్, ప్రజా సాక్షి సైదులు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు...



## గుండాల మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండలంలోని వివిధ గ్రామాల తో పాటు మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్స వాళ్లు అధికారికంగా నిర్వహించి ఎంపీడీవో దేవేందర్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం మనమందరం భాగస్వాములు కావాలని సంబంధ వర్గాలకు అన్ని రకాల రిజర్వేషన్లు కల్పించే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించిన వ్యక్తి అని కొనియాడారు నేటి యువతకు మహానుభావుల చరిత్ర తెలియవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ప్రతి పౌరునికి ఓటు హక్కు తో పాటు సమన్వయ న్యాయం జరిగే విధంగా రాజ్యాంగాన్ని రూపొందిన వ్యక్తిగా ప్రజల హృదయాల్లో నెలకొని ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల యువజన సంఘాల అధ్యక్షతోపాటు డిప్యూటీ తాసిల్దార్ నీలిమ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన కరపత్రాలు

వాజేడు, ఏప్రిల్ 14, క్రైమ్ మిర్రర్ న్యూస్: ములుగు జిల్లా వాజేడు మండల వ్యాప్తంగా మావోయిస్టు పార్టీకి వ్యతిరేకంగా గిరిజన యువజన సంఘం పేరిట కరపత్రాలు వెలిశాయి. పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల టేకులగూడెం, కృష్ణాపురం, కడేకల్, పేరూరు గ్రామాలలో అదేవిధంగా వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొప్పుసూరు, మొరుమూరు, ప్రగల్లపల్లి గ్రామాల పరిసర ప్రాంతాలలో సోమవారం కరపత్రాలు వెలువడటంతో మండలంలో బయానక వాతావరణం ఏర్పడింది. కర్రెగుటల్లో మందుపాతరలు ఉన్నాయంటూ మావోయిస్టులు ప్రకటించిన నేపథ్యంలో మావోయిస్టు పార్టీకి వ్యతిరేకంగా వెలిసిన కరపత్రాలలో అడవుల్లో బాంబులు గిరిజన గుండెల్లో గుబులు, ఎంతకాలం ఈ అరాచకాలు, గిరిజనుల జీవనాధారమైన అడవికి వెళ్లకుండా మావోయిస్టులు బాంబులు అమర్చడం సరైన పద్ధతి కాదని, మావోయిస్టులపై తిరగబడే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరిస్తూ మావోయిస్టుల అరాచకాలు ఆపాలని కరపత్రాల్లో పేర్కొన్నారు. వాజేడు మండల వ్యాప్తంగా కరపత్రాలు వెలువడంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందో అని అర్థం కాని పరిస్థితిలో ఏజెన్సీ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.




క్రైమ్ మిర్రర్ Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

# అన్ని వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ శ్రమించారు

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి**

గండిపేట్(క్రైం మిర్రర్): అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ శ్రమించారని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్‌లో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ ఇన్‌చార్జీ టింకురెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష్‌ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు రవికాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు , కుల సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి జయంతి ఉత్సవాలలో పాల్గొని మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ కొనియాడారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల భూముందుకు తీసుకు వెళ్ళాలని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ బిజెపి మండల అధ్యక్షులు బోల్క కొమరయ్య బిజెపి, సీపీఎం మండల కార్యదర్శి శంకర్ రెడ్డి, కాంగ్రెస్



నాయకులు కళ్ళెం కృష్ణారెడ్డి, ఇమ్మారెడ్డి రాజబహుదుర్ రెడ్డి కట్ట మల్లారెడ్డి,పన్నాల మల్లారెడ్డి పసుల అశోక్ యాదవ్ గారు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల నాగమల్లు,ఇరుగు కృష్ణ,నకిరెకంటి మధు,ఎంఈఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఇరుగు ముత్తయ్య,ఉపాధ్యక్షులు కాసర్ల అనిల్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పాల్వాయి బాలయ్య పరశురామ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్,మండల కాంగ్రెస్ నాయకులు ఇరుగు ఏకస్వామి,కందుకూరి శ్రీకాంత్, కందుకూరి నాగేష్ ,నకిరేకంటీ వీరబాబు శ్రావణ్ వరుణ్ నకిరేకంటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్**

గండిపేట్(క్రైం మిర్రర్): బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఆమె పాల్గొని నివాళులు అర్పించారు. రాజ్యాంగ రూపకర్త, బడుగు, బలహీన వర్గాల దిక్సూచి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**గండిపేట్(క్రైం మిర్రర్):** మహనీయులను ఆదర్శంగా తీసుకోని వారి అడుగుజాడల్లో నడవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్,మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, అంకం శ్రీనివాస్ నేత, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, సురేష్ గౌడ్, ఇతర నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** భారత రాజ్యాంగ నిర్మాత, దళిత జాతి అభ్యున్నతి కోసం పోరాడిని మహనీయుడు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సంధర్భంగా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మండల పరిధిలోని తమ్మడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ, అంబేద్కర్ త్యాగం, కృషి పోరాట ఫలితమే నాడు మనమందరం ఆయన తెచ్చిన ఫలాలను అనుభవిస్తున్నామని, రాజకీయంగా, ఉద్యోగ పరంగా సమాజంలో తలెత్తుకొని బ్రతుకుతున్నామని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకొని, ముందుకు నడవాలని ఆయన అన్నారు.. అనంతరం గ్రామంలో నిర్వహించే శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలలో పాల్గొని దేవుని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్, మండల కార్యవర్గ సభ్యులు ఆకుల రఘుమయ్య, కోన్రెడ్డి యాదగిరి, బుర్ర శేఖర్, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు ఇస్కిల్ల మహేందర్, నాయకులు జిల్లా బాలకిషన్ నరసింహ, మల్లేష్, రాజయ్య, యాదయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## రాజకీయాల కతీతంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..!

**హర్షం వ్యక్తం చేసిన తిరుమలాపుర్ , రంగదామునిపల్లి గ్రామాల ప్రజలు.**

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల తిరుమలాపూర్,రంగదామునిపల్లి లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలు సమ న్వయంతో అన్ని పార్టీల నేతలు. అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య నాయకులు సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, పార్టీల నాయకులు, పుర ప్రముఖులు, పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ వేడుకలు ఘనంగా జరగడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ఇటీవలనే బిసి రిజర్వేషన్ల శాతాన్ని 42 శాతానికి పెంచడం, అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ జీవో ను విడుదల చేయడం పట్ల, సభికులు, ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ఒక్కొక్కరుగా అంబెడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ప్రజాప్రతినిదులు. అధికారులు.గ్రామంలోని అన్ని కుల సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు బండ్లగూడ జాగీర్‌లో ఘనంగా

గండిపేట్:(క్రైమ్ మిర్రర్) బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని హిమయత్ సాగర్ మరియు బండ్లగూడ చౌరస్తాల్లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కమిషనర్ బి. శరత్ చంద్ర హాజరై, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "డా. బిఆర్ అంబేద్కర్ సమాజానికి అందించిన సేవలు అమోఘం. సమానత్వం, న్యాయం, స్వాతంత్ర్యం వంటి విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలి" అని అన్నారు. ఆయన ఆశయాలను నేటి తరానికి చేరవేయడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు........



## సీఎం సహాయ నిధి పేదలకు వరం

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**



గండిపేట్(క్రైం మిర్రర్): సీఎం సహాయ నిధి పేదలకు వరంగా మారిందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్‌కు చెందిన సోనీభాయ్ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంగా ఆయన చికిత్సకు సరైన డబ్బులు లేక ఇబ్బంది పడుతుండడంతో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ విషయాన్ని తెలుసుకోని ఆయన చేతుల మీదుగా రెండు లక్షల ఎల్‌వోసీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎన్ ధనుంజయ్,ప్రేమ్ గౌడ్, గట్టయ్య, అడికే అర్జున్,శ్రీనివాస్ రెడ్డి,ఓం ప్రకాష్, కృష్ణ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో మణికొండలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మణికొండ చౌరస్తా వద్ద అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, అంజన్‌గౌడ్, అధ్యక్షుడు రవికాంత్‌రెడ్డి, సిద్ధప్ప, బీరప్ప, రాఘవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు వందన, శ్వేత, ఇంద్రారెడ్డి, సునీత, శివకుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు వినోద్, మాజీ వార్డు సభ్యులు రాజేష్, యాదయ్య, కుమార్, రాములు, గణేష్, దేవేందర్, భీమ్‌రెడ్డి, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం గడువు పెంచినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు..... కళ్లెం లక్ష్మారెడ్డి

**గండిపేట్: (క్రైమ్ మిర్రర్):** యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు ఈ నెల 24 వరకు పొడగిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి కళ్లెం లక్ష్మారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు........



క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 15-4-2025


# డా. బి అర్ అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం

## అంబేద్కర్ ఆశయాలు సాధించడమే నిజమైన నివాళి

## సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి: గోశిక కరుణాకర్



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ మాట్లాడుతూ... దేశంలోని అన్ని వర్గాల వారికి ఆర్థిక సామాజిక న్యాయం, రాజకీయ రంగాల్లో సమన్యాయం ఉండాలని ఆకాంక్షించి భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించి మనకు అందించిన మహా పురుషుడు సాహితీవేత్త అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ... భారతదేశ రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలను దేశంలోని అన్ని వర్గాలకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత భారత దేశ ప్రతి పౌరుని మీద ఉందన్నారు. అంబేద్కర్ కలలు గన్న అసమానతలు లేని సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు డివైఎఫ్ఐ సంఘ సభ్యులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, అవ్వారీ రామేశ్వరి, నాయకులు బండారు నరసింహ, దండా అరుణ్ కుమార్, ఎండి ఖయ్యూం, ఉప్మాగుల శ్రీనివాస్, బత్తుల దాసు, బోదాసు నరేష్, బాతరాజు దశరథ, కట్ట కృష్ణ, బొడ్డు అంజిరెడ్డి, బండారు విక్రమ్, చికూరు ఈదయ, దాసరి ప్రకాష్, బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి . ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహణ

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, అంబేద్కర్ చేసిన సేవలు, ఆయన రచించిన రాజ్యాంగం ప్రాముఖ్యతపై ప్రస్తావించారు. వారు సమాజంలో సమానత్వం, న్యాయం సాధించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలంలోని వివిధ గ్రామాలలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. చర్ల మండలంలోని ఇప్పాయిపల్లి గ్రామంలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను నూతన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పెద్ద మొత్తంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ వారి జీవితంలో బడుగు బలహీన వర్గాలకు చేసిన ఎన్నో కార్యక్రమాలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ కుల్కచర్ల పిఎస్సిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, దళిత యువశక్తి యువజన సంఘం మండల అధ్యక్షులు కర్రే భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, పై పల్లి మాజీ సర్పంచ్ కె నరసింహులు, ఏ.రాములు, బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండుమల్ల ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి.నర్సింహులు, ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, ఇందిరా క్రాంతి సిసి ఈ బాలకృష్ణయ్య, అంబేద్కర్ యువజన సంఘం ఇప్పాయిపల్లి గ్రామ అధ్యక్షులు పోటీ చంద్రయ్య, ఉపాధ్యక్షులు బోరింగ్ నరసింహులు ఎర్ర.మైబు, ప్రధాన కార్యదర్శి ఎర్రం శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి బోరింగ్ శ్రీనివాస్ ఎర్రం రాములు, మీడియా కన్వీనర్ ఎర్రం జాను, కమిటీ సభ్యులు ఎర్రం మల్లేష్, ఎర్రం రాములు, గ్రామ పెద్దలు పోటీ నర్సింలు, ఎర్రం వెంకటయ్య, ఎర్రం ఆశన్న, ఎర్రం పోటీ శ్రీనివాస్, ఎర్రం నరసింహులు, అంబేద్కర్ సంఘ సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహణ




క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: భారత రాజ్యాంగ శిల్పి, మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని మిర్యాలగూడ పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వై జంక్షన్ వద్ద ఉన్న విగ్రహానికి, రైతుబజార్ సమీపంలోని విగ్రహానికి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి నల్లమోతు భాస్కర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని, అంబేద్కర్ అందించిన సేవలను, సమానతా సమాజ నిర్మాణంలో ఆయన పోషించిన పాత్రను గుర్తుచేశారు. ఆయన మాట్లాడుతూ, "అంబేద్కర్ ఆశయాలను గడచిన పదేళ్ల కేసీఆర్ పాలన సాకారం చేసింది. దళిత, బహుజన, సబ్బండ కులాల అభివృద్ధికి రైతుబంధు, దళితబంధు వంటి పథకాలు మార్గదర్శకంగా నిలిచాయి" అని అన్నారు.అలాగే, అంబేద్కర్ ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, వారికి కృతజ్ఞతగా కొత్త సచివాలయాన్ని 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం'గా నామకరణం చేశామని చెప్పారు. ప్రపంచంలోనే అత్యున్నతమైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పి తెలంగాణ సమాజం ఆయనకు ఘనంగా నివాళు లర్పించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అనేక ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు. వారి పేర్లలో అన్నబీమోజు నాగార్జునచారి, ఎండి మోహసిన్ అలీ, దైద శ్రీనివాస్, దైద సత్యం, చౌగాని బిక్షంగౌడ్, నంద్యాల శ్రీరాం రెడ్డి, పునాటి లక్ష్మీనారాయణ, కేసరపు శంకర్, ఉబ్బపల్లి శంకర్ తదితరులు ఉన్నారు.

# సమాజానికి అంబేద్కర్ ఒక శక్తి

## జయంతిలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: సమాజానికి అంబేద్కర్ ఒక వ్యక్తి కాదని శక్తి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలనేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి అంబేద్కర్ ఒక స్ఫూర్తిదాయకంగా నిలిచారని కొనియాడారు. అనేక కష్టాలు, అవమానాలు ఎదుర్కొని తమ జాతి అభ్యున్నతితోపాటు పేద ప్రజల సంక్షేమం కోసం రాజ్యాంగం రచించారని గుర్తు చేశారు. జయంతి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించడం కాదని ఆయన చూపిన మార్గాన్ని పాలకులు అవలంబించినప్పుడే నిజమైన నివాళ్ళు అన్నారు. ఆయన రూపొందించిన రాజ్యాంగంలోని సంక్షేమ పథకం ఫలాలు పేదలకు అందుతున్నాయని చెప్పారు. ప్రపంచానికి బుద్ధిజం, మార్క్సిజం, అంబేద్కరిజం మాత్రమే అవసరమని చెప్పారు. వీరి దారినే పేద ప్రజలకు నిజమైన న్యాయం అందుతుందని చెప్పారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేసేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఆయన చూపిన మార్గాన్ని ఎంచుకొని ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, గాదే పద్మ, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి జిల్లా నాయకులు రవినాయక్, పోలేబొయిన వరలక్ష్మి, ఆయూబ్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, తిరుపతి రామ్మూర్తి, వాడపల్లి రమేష్, మాధవ్ రెడ్డి, నాయకులు దేశిరం నాయక్, పిల్లుట్ల సైదులు, రాంచంద్రు, పాపిరెడ్డి, అరుణ, పులమ్మా, కరిమున్నిసా బేగం, శ్రీను, రామారావు,వెంకన్న పాల్గొన్నారు.



## సర్వేల్ గురుకుల పాఠశాలను సందర్శించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ - బుర్రా వెంకటేశం

**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం సర్వేల్ గురుకుల పాఠశాలను సందర్శించిన 1983-84 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థి ప్రస్తుతం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గా విధులు నిర్వహిస్తున్న బుర్రా వెంకటేశం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు అమీరుల్లా ఖాన్, పాల్వాయి రజిని, రామ్మోహన్ రావు పాఠశాలను సందర్శించారు. తాను చదివి విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలంతా కలిసి తిరిగి తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులతో మాట్లాడుతూ అందరూ సమయాన్ని చక్కగా వినియోగించుకొని మంచి స్థాయిలో ఉండాలని తెలంగాణకు గర్వకారణంగా నిలవాలని ఆక్షాకించారు. విద్యార్థులచే నిర్మించబడిన సంస్కృతిక కార్యక్రమాల ఆహుతులను అలంకరించాయి. ఇందులో బుర్రా వెంకటేశం రచించిన అమ్మ చేసిన బొమ్మను అనే పాటపై చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి రమణ కుమార్, డిప్యూటీ సెక్రటరీ ప్రసాద్, పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సతీష్ కుమార్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు మజ్జిగ పంపిణీ



నల్లగొండ(క్రైమ్ మిర్రర్): నల్గొండ జిల్లా కేంద్రంలో హైదరాబాద్ రోడ్ లో గల, వివేకానంద విగ్రహం వద్ద అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రారంభించిన, చలివేంద్రం వద్ద, అన్వి ఫౌండేషన్ చైర్మన్ ఇటికాల శ్రీకాంత్ సహకారంతో, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇటికాల శ్రీకాంత్, సోషల్ యాక్టివిస్ట్ సాదిక్ పాషా పాల్గొని మజ్జిగ పంపిణీ చేశారు. అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు చైర్మన్ సురకారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, రోజు చల్లని నీటితో పాటు వారానికి ఒకసారి మజ్జిగ పంపిణీ చేయడానికి సహకరిస్తున్న టీమ్ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో తమ వంతుగా సహకారం అందించిన ఇటికాల శ్రీకాంత్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సాదిక్ పాషా చేసిన ఎన్నో సేవా కార్యక్రమాలు, ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు ఇన్స్పిరేషన్ గా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ, సభ్యులు కంచర్ల రఘురాంరెడ్డి, పాలకూరి నర్సింహ గౌడ్, అయితరాజు ప్రసాద్, చర్లపల్లి అశోక్, ఇటికాల సైదులు, దోనాల లింగారెడ్డి, దేప నవీన్ రెడ్డి, కట్టెబోయిన సంజీవ యాదవ్, మందడి రామ్ రెడ్డి, యలిజాల శంకర్, తుమ్మలపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యే మార్గదర్శకం... అంబేద్కర్ సందేశాన్ని పాటిద్దాం : ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: భారత రాజ్యాంగ నిర్మాత, దేశ తొలి న్యాయశాఖ మంత్రి, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని మిర్యాలగూడ నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్), ఎమ్మెల్సీ కే. శంకర్ నాయక్ సోమవారం నిర్వహించిన పలు వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి అర్పించిన అనంతరం, మిర్యాలగూడ పట్టణంలోని పలు ప్రదేశాల్లో ఆయన విగ్రహాలను సందర్శించి ఘనంగా నివాళులు సమర్పించారు. తరువాత దామరచర్ల మండల కేంద్రంలో జయంతి కార్యక్రమాల్లో పాల్గొని అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ ప్రపంచ మేధావుల్లో ఒకరు. కుల, మత భేదాల్లేని భారతదేశం కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారు. దళితులపై ఉన్న వివక్షను పోరాడి రూపుమాపిన ఘనత ఆయనది" అన్నారు. అంతేకాక, "అంటరానితనంపై చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. విద్యే ఒకేఒక్క ఆయుధమని చెప్పారు. ఆయన కేవలం ఒక కులానికి చెందిన వారు కాదు, భారత దేశ గర్వకారణమైన జాతీయ సంపద" అని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఆర్ బ్రదర్స్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం చౌటుప్పల్




చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొన్నారు. అదేవిధంగా అంబేద్కర్ సీనియర్ నాయకులు కొరగొని లింగస్వామి, బోదుల నర్సింహా, ఆరుట్ల యాదయ్య, ఊదరి యాదయ్య లు మాట్లాడుతూ... అంబేద్కర్ దళితుల కే కాకుండా సబ్బండ వర్గాలకు న్యాయం చేసిన వ్యక్తి అని కొనియాడారు. డాక్టర్ అంబేద్కర్ ఒక సామాజిక సంస్కర్త, న్యాయవేత్త, ఆర్థికవేత్త, రచయిత, బహుభాషావేత్త, పండితుడు వివిధ మతాల ఆలోచనాపరుడు అని అన్నారు. 1936 ఆగస్టు 15న, ఆయన అణగారిన వర్గాల ప్రయోజనాలను కాపాడటానికి, ఎక్కువగా శ్రామిక వర్గ ప్రజలను కలిగి ఉన్న ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించారు. 1942 సంవత్సరంలో ఆయన భారత గవర్నర్ జనరల్ కార్యనిర్వాహక మండలిలో కార్మిక సభ్యుడిగా నియమితులయ్యారని అన్నారు .1946 సంవత్సరంలో ఆయన బెంగాల్ నుండి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారని తెలిపారు. అదే సమయంలో అతను తన "శూద్రుడు ఎవరు?" అనే పుస్తకాన్ని ప్రచురించాడు. స్వాతంత్ర్యం తరువాత, 1947 సంవత్సరంలో దేశ మొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ మొదటి మంత్రివర్గంలో ఆయన న్యాయ శాఖ మంత్రిగా నియమితులయ్యారు. కానీ 1951 సంవత్సరంలో కాశ్మీర్ సమస్య, భారతదేశ విదేశాంగ విధానం, హిందూ కోడ్ బిల్లుకు సంబంధించి ప్రధాన మంత్రి నెహ్రూ విధానంతో విభేదాలను వ్యక్తం చేస్తూ, ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీకి డాక్టర్ అంబేద్కర్ చైర్మన్‌గా ఉన్నారు. ఆయన మూడు రౌండ్ టేబుల్ సమావేశాలలో పాల్గొన్నారు. 1932 సంవత్సరంలో, డాక్టర్ అంబేద్కర్ మహాత్మా గాంధీతో 'పూనా ఒప్పందం'పై సంతకం చేశారు. దీని ద్వారా దళిత తరగతులకు ప్రత్యేక ఓటర్లను డిమాండ్ చేసే ఆలోచనను ఆయన విరమించుకున్నారు. (కమ్యూనల్ అవార్డు)1952 సంవత్సరంలో, కొలంబియా విశ్వవిద్యాలయం అతనికి ఎల్ ఎల్ డి డిగ్రీని ప్రదానం చేసింది. భారత రాజ్యాంగ రచనలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా నియమించబడింది. 1955లో ఆయన 'భాషా స్థితిపై ఆలోచనలు' అనే పుస్తకాన్ని ప్రచురించారు. 1990 సంవత్సరంలో ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బోదుల లింగస్వామి, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల శేఖర్, మాజీ కౌన్సిలర్ కొరగొని లింగస్వామి, బోదుల నర్సింహా, ఆరుట్ల యాదయ్య, ఊదరి యాదయ్య, ఆరుట్ల యాదయ్య, బోయ రామచంద్రం, ఆరుట్ల నర్సింహా, బోదుల రామచంద్రం, పురు శంకర్, ఊదరి నరేష్, పురు నరేష్, ఆరుట్ల రాజు, గణేష్, సాయి జీవన్, శశికిరణ్, విగ్నేష్, రాకేష్, సాయి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బొడ్డు శ్రవణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, బోయ రాము, సుక్క సుదర్శన్, చింతల సాయిలు, పస్తం గంగ రాములు, తూర్పాటి శంకర్, ఊదరి నరసింహ, అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారమే అంబేద్కర్ కు ఘనమైన నివాళి


**తెలంగాణ రాష్ట్ర హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్**



**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకాని శివప్రసాద్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం శివప్రసాద్ మాట్లాడుతూ... భారతదేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన మహోన్నతమైన వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు . అంబేద్కర్ ఆశయాలను సాధిస్తూ, రాజ్యాంగాన్ని కాపాడుతూ, రాజాధికారాన్ని సాధించినప్పుడే అతనికి ఘనమైన నివాళులు అని అన్నారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఇచ్చినటువంటి అవకాశాలను వినియోగించుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ అధ్యక్షులు చినుకని యువరాజు, మార్గం వెంకటేష్, శ్రీను, భగవంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహలింగాపురంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

కాడిగారి రాజశేఖర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** మహాలింగాపురం గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేకూర్త కృష్ణారెడ్డి, కాడిగారి రాజశేఖర్ రెడ్డి ,కే ,లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి భవాని యాదగిరి ,మరియు భవాని మాణిక్యం ,భవాని విట్టల్, భవాని భీమ్రావు, బోద వెంకటయ్య, బోద దయాకర్, బోద రామచందర్, నల్లోల్ల మాణిక్యం ,బోద శంకరయ్య, నల్లోల్ల గోపాల్, మైసనోళ్ల మాణిక్యం ,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:భారత రత్న డా,బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా సోమవారం కుల్కచర్ల మండల బీజేపీ పార్టీ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద్ రావు గారు పాల్గొని అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియ జేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కి భారతరత్న ఇచ్చి సత్కరించిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని పేర్కొన్నారు,కాంగ్రెస్ పార్టీ వారు అంబేద్కర్ గారి పైన ఓట్ల రాజకీయం చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. భారత దేశంలో జరిగిన ఎన్నికల్లో అంబేద్కర్ గారిని కాంగ్రెస్ పార్టీ ఓడించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దిశ కమిటీ మెంబెర్ డాక్టర్ జానకి రాం, బీజేపీ సీనియర్ నాయకులు చంద్రలింగం, బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్, గిరిజన మోర్చా అధ్యక్షులు కట్రావత్ మహేష్, ఉపాధ్యక్షులు పెరమల్ల వెంకటేష్, బీజేపీ నాయకులు కొండా అంజి, పంతుల శివ, పోమాల నరేష్, గాదె మల్లేష్,సంతోష్, ధనుంజయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటమే ఎస్సీ వర్గీకరణ విజయం

**మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తమ్మర మహిళలు**




**కోదాడ ఏప్రిల్ 14 (క్రైమ్ మిర్రర్) :** కోదాడ ఎస్సీ వర్గీకరణ కోసం పద్మ శ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా పోరాటం చేసి సాధించుకున్న పోరాట విజయమే ఎస్సీ వర్గీకరణ అని బచ్చలకూరి చైతన్య అన్నారు. సోమవారం తమ్మర లో డప్పులతో ర్యాలీ తీసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తమ సంతోషాలనే వ్యక్తం చేశారు ,70 ఏళ్ల అన్యాయానికి 30 ఏళ్ల పోరాటం తోడై మూడు గ్రూపులుగా వర్గీకరణ సాధించడం జరిగిందని అన్నారు. ఈ వర్గీకరణ పోరాటం పూర్తిగా మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే అన్నారు. , మాదిగలకు రావాల్సిన రిజర్వేషన్ కోటాను పెంచి న్యాయం చేశారు అని అన్నారు. ఈ సందర్భంగా మాదిగ అమరవీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరి భారతమ్మ, బచ్చలకూరి చైతన్య, పగిడిమర్రి రమణ, బంక కరుణ , బచ్చలకూరి కల్పన, వంగూరి నాగలక్ష్మి , పెద్దపంగు లక్ష్మి, కొంగల మాధవి, వంగూరి లక్ష్మి, పెద్దపంగు దేవ కరుణ ,కొంగల నీలమ్మ కొంగల వెంకట్రాములు , వంగూరి మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం౹ మరొకరికి ప్రాణదానం

**అంబేద్కర్ ఆశయాలను నెరవేరుద్దాం సమాజసేవలో పాల్గొందాం**

**రావిర్యాలలో ఘనంగా అంబేద్కర్ 134 వ.జయంతి వేడుకలు**



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వం మండలం, తుక్కుగూడ మున్సిపాలిటీ లోని రావిర్యాలలో డా బి ఆర్ అంబేద్కర్134 వ. జయంతిని ఘనంగా నిర్వహించారు జయంతిని పురస్కరించుకొని యంగ్ పవర్,అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని రావిర్యాల చౌరస్తాలోఏర్పాటు చేసారు. రక్తదాన శిబిరానికి గ్రామంలోని యువకులు రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారు.కుల,మత,పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమం పాల్గొన్నారు ఈ కార్యక్రమం ని ఉద్దేశించి మాజీ కౌన్సిలర్ తూర్పు అనిత జయరాజ్ మాట్లాడుతూ మహనీయుడు డా "అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని తెలియజేశారు రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్నవారికి సమయానికి రక్తాన్ని అందించి వారి ప్రాణాలను కాపాడినవాళ్ళు అవుతామని అన్నారు.రక్తదానం ద్వారా పోయే ప్రాణాన్ని కూడా మళ్ళీ ప్రాణం పోసినవాళ్ళం అవుతామని గుర్తుచేశారు.ఈ కార్యక్రమం లో ఆలేటి బాబయ్యా,జెల్లల లక్ష్మయ్య, దానని రాజు,పొట్టోళ్ళ నర్సింహా, కోటగాళ్ళ రాజ్ కుమార్,కిన్నెరా భాస్కర్, కోటగాళ్ళ రంజిత్, ఎం రాజు, భూషణ్ గ్రామం లోని యువజన సంఘాల పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## గీత వృత్తిలో ప్రమాదల నివారణకు తక్షణమే సేఫ్టీ మోకులు అందించాలి

**కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు: రాగిరు కృష్ణయ్య**



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కల్లుగీత వృత్తిలో కల్లుగీత కార్మికులకు జరుగుతున్న ప్రమాదాలు నివారించడం కోసం తక్షణమే గీతా కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం కిట్టులను అందించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరు కృష్ణయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామానికి చెందిన గీత కార్మికుడు తాటి చెట్టు పై నుండి కింద పడి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న గీత కార్మికుడు మారగోని పెద్ద అంజయ్య గౌడ్ ను కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు భత్తుల లక్ష్మయ్య, మండల అధ్యక్షులు మారగోని అశోక్ తదితరులు కలిసి అంజయ్య గౌడ్ ను పరామర్శించారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ... యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇటీవల కల్లు గీత వృత్తిలో ప్రమాదాలు పెరిగాయని గీతా కార్మికులు మరణించడం, గాయపడడం జరుగుతుందని గాయపడిన, మృతి చెందిన వారికి రావాల్సిన ఎక్స్‌గ్రేషియా, జిల్లా లో 79 మందికి గాను 2 కోట్ల 77 లక్షల రూపాయలు రావాల్సి ఉందని వాటిని ఇవ్వడం కోసం నిధులు ప్రభుత్వం విడుదల చేసి బాధితులకు తక్షణమే ప్రభుత్వం అందించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కృషి

**రాజ్యాంగబద్ధంగానే ఎస్సీ వర్గీకరణ చేశారు౹ కి ఎల్ ఆర్**

**దళితుడి ఇంట్లో సన్నబియ్యం సహపంక్తి భోజనం చేసిన కె ఎల్ ఆర్**

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్) :** పేదోడు కూడా కడుపునిండా అన్నం తినేలా సన్నబియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీ మంకాల్ గ్రామంలో దళిత నాయకుడు కప్పల రాజు ఇంట్లో లక్ష్మారెడ్డి సన్నబియ్యం- సహపంక్తి భోజనం చేశారు.సమసమాజం నిర్మాణం,సమాన విద్య- సామాజిక న్యాయం అంబేద్కర్ ఆశయ సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు కె ఎల్ ఆర్ సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆలోచనతోనే సన్నబియ్యం పేదోడికి అందుతుందన్నారు కేఎల్ఆర్. గత పదేళ్లల్లో కనీసం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని బీఆర్ఎస్ నాయకులు... ఏడాదిలోనే రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం ఇస్తుంటే విమర్శలు చేయటం తగదన్నారు. ఎస్సీ వర్గీకరణతోనే ఆయా ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు కిచ్చెన్నగారు.ఇవాల్టి నుంచి ఎస్సీ వర్గీకరణ అమలుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత నాయకుడు రాజు ఇంట్లో సహపంక్తి భోజనం చేయటం సంతోషమన్నారు కేఎల్ఆర్.అంతకు ముందు మంకాల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు కిచ్చెన్న సహా కాంగ్రెస్ నేతలు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, మహిళ నాయకురాళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ ప్రతినిధులు పాల్గొన్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.